వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 9, డిసెంబర్, 2022 16 పేజీలు

## పాఠశాలల అభివృద్ధిపై కలెక్టర్లతో సమీక్షించిన మంత్రి


కలెక్టర్లతో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

16లో..

## అడవిలో చెక్ పోస్ట్...
# అడ్డంగా వసూల్!!



2 లో..

తాడ్వాయి, ప్రభాతవార్త :
అడవిలో చెక్‌పోస్ట్ ... అడ్డంగా పైసాల్ వసూల్ ..! హనుమకొండ నుంచి మంగపేటకి వెళ్లే చిన్నా చితక వాహనల నుంచి ఇసుక లారీల వరకు వసూలు చేయడం అడవి శాఖ సిబ్బంది నిర్వాకం ఇది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం సమీపంలో జాతీయ రహదారి ప్రధాన రోడ్డు వెంబడి తాడ్వాయికి సమీపంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. ఉన్నట్టుండి ఆ చెక్‌పోస్ట్ వద్ద ఐదు నుంచి పదిమంది వరకు సిబ్బంది ఉంటున్నారు.

మా డిఎస్ఓ సార్ చెప్పిండ్రూ అంతే
మా అడవిలో నుంచి వాహనలు వెళితే ఇవ్వాల్సిందే
అందినకాడికి దంచుడే మా పని
ఎంట్రీ ఫీజు ఎక్కడ లేదు ఇక్కడే
చిన్న చితక నుంచి ఇసుక లారీదాకా
చెక్‌పోస్ట్ వద్ద ఐదు నుంచి పదిమంది సిబ్బంది ఉన్నారు





## చాప కింద నీరులా సింగరేణి..
# ప్రైవేట్ పరం

**సింగరేణితో కేంద్రం ఆట**

**కార్మిక వర్గంలో నిరసనలు**





2 లో..

జయశంకర్, భూపాలపల్లి :
కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థతో ఓ ఆట ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే దాదాపుగా నెల రోజుల క్రితం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. ఈ సభలో ఆయన సింగరేణి కాలరీస్ సంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం చేయమని, అలా ప్రైవేటీకరణ చేసే ఆలోచన కూడా కేంద్ర ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు.

## నాణ్యతా ప్రమాణాలతో
# పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : పీఓ




16లో..

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:
స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో గురువారం ఉమ్మడి వరంగల్‌జిల్లా ఇంజనీరింగ్ అధికారులతో ప్రాజెక్టు అధికారి అంకిత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీతకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## వైన్ షాపుల వద్ద
# అబ్కారీ నిఘా

ప్రభాతవార్తప్రతినిది
మహబూబాబాద్
ఈ ఫోటోలో మీరు చూస్తున్న దృష్యం ఓ వైన్‌షాపు ముందు అబ్కారి శాఖకు చెందిన పోలీస్ కాపలాగా నిల్చున్నాడు.ఇదేమిటని అశ్యర్యపోకండి అబ్కారి శాఖ మద్యం అదిక దరలకు వైన్స్‌షాపు యజమానులు విక్రయించ కుండా చూసేందుకు ఇలాంటి ఏర్పాటు చేశారు.





2 లో..

# అడవిలో చెక్ పోస్ట్..... అడ్డంగా వసూల్!!

(మొదటి పేజీ తరువాయి..)

హనుమకొండ నుంచి మంగపేట వెళ్లే వాహనాలను, మంగపేట నుంచి హనుమకొండ వాహనాలను ఆపడం, వసూల్ చేయడం. ఇదే మా పని, అంతే కాకుండా మా జులుమ్ అంతే మేమింతే మమ్మల్ని అడిగే వారు ఎవరూ లేరు మా డిఎస్ఓ సార్ చెప్పింద్రూ అంతే, మా అడవిలో నుంచి వాహనాలు వెళితే ఇవ్వాల్సిందే, అంతే కాకుండా అందిన కడికి దంచుడే మా పని, ఏంట్రీ ఫీజు ఎక్కడ లేదు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ లేదు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఇక్కడే వసూలు చేయడం. చిన్నచితక వావానాల నుంచి ఇసుక లారీల దాకా వసూలే వసూల్. చిన్న వాహనం అయితే 100, మాములు వాహనం అయితే 200, ఇసుక లారీ అయితే 300 ఇచ్చి వెళ్లిపొవల్సిందే ఇది అడవి శాఖ అధికారుల నిర్వాకం. చెక్ పోస్ట్ వద్ద డబ్బులు వసూలు కోసం ఉంటున్న సిబ్బంది బెస్ క్యాంపు, బీట్ అధికారులు, ఒక్క పెద్ద సార్ మొత్తానికి పదిమంది ఉంటాము ఇదే మా లక్ష్యం అంటున్న అడవి శాఖ అధికారులు. వాహనాలు నిలపడంతో డబ్బులు ఇవ్వాలి అంటూ వాహనల దగ్గరికి వస్తున్న అడవి శాఖ సిబ్బందిని చూసి డ్రైవర్లు పారిపోతున్నారు. ఇదేమో కొత్తగా ఉంది అంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. నట్ట అడవిలో చెక్‌పోస్ట్ పెట్టి డబ్బులు ఇస్తేనే పోనిస్తాం లేకపోతే వాహనాన్ని కదలనివ్వం సీల్ వేస్తాము. అంటూ హెచ్చరిస్తూ అడవి శాఖ సిబ్బంది జుముం జారీ చేసారు. హనుమకొండ నుండి వస్తున్న ప్రతీ వాహనదారుడు ఇదే ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటి అని తము నిలదిస్తే వాహనం సీజ్ చేస్తామని హెచ్చరిస్తున్నారు. తమకు చేసేది ఏమి లేక డబ్బులు ఇస్తున్నాం. ఈ తతగం గడిచిన నాలుగు రోజులుగా అడవి శాఖ వసూల్ చేసే బాగోతం గురువారం వెలుగులోకి వచ్చింది. దీనిపై ప్రభుత్వం స్పందించి, చర్యలు తీసుకొని చెక్‌పోస్ట్ వద్ద అడ్డండి వసూల్ చేస్తున్న వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# చాప కింద నీరులా సింగరేణి ప్రైవేట్ పరం

గత రెండు సంవత్సరాల కాలంగా కేంద్ర ప్రభుత్వం ఒక నూతన సాంప్రదాయాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం కోల్ ఇండస్ట్రీ ముందుకు వచ్చింది. ఇందులో నూతనంగా ఒక ప్రతిపాదనలు తెచ్చారు. దేశ వ్యాప్తంగా నూతనంగా చేపట్టాలని సిద్ధం చేసిన నూతన బొగు గగనులు ఓపెన్ టెండర్ విధానాన్ని ప్రవేశ పెట్టింది. ఈ ఓపెన్ టెండర్ విధానంలో జాతీయ అంతర్జాతీయ బొగ్గు ఉత్పాదక సంస్థలు ఎవరైనా ఈ టెండర్లలో పాల్గొనవచ్చు. అందులో టెండర్ దక్కించుకున్న సంస్థకు ఆ బొగ్గు గనులను అప్పగిస్తారు. అయితే ఇంత కాలం అలాంటి ప్రక్రియ లేదు. తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు నిక్షేపాలను అన్వేషణ చేసి ఏ ప్రాంతంలో బొగ్గు గనుల ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉంటుందని అన్ని వివరాలు తెలియపరుస్తూ కేంద్ర ప్రభుత్వానికి అనుమతి కోరితే అన్ని అభ్యంతరాలు నివృత్తి చేసుకొని సింగరేణి సంస్థకే ఆ నూతన బొగ్గు గనుల తవ్వకానికి అనుమతులు కట్టబెట్టారు. కానీ ఇప్పుడు కొత్త ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం తెస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాక్‌ల కోసం అనుమతులు కోరింది. సింగరేణి అనుమతులను నిరాకరించారు. నూతనంగా పార్లమెంట్ ద్వారా తెచ్చిన రెగ్యులేటరీ అథారిటీ ప్రకారం దేశంలో ఉన్న ఖనిజ సంపద పొందడానికి కేంద్ర ప్రభుత్వానికి సర్వ అధికారాలు ఉంటాయని ఆ రెగ్యూలేషన్ సారాంశం. ఈ చట్టం ప్రకారం మన సింగరేణి కాలరీస్ సంస్థ విస్తరించి ఉన్న ప్రాంతంలోని కోయగూడెం, కల్యాణి గని బ్లాక్ 6, సత్తు పల్లి బ్లాక్ 3, శ్రావణ్‌పల్లి తదితర బొగ్గు గనులు సింగరేణి కాలరీస్ పరిధిలో ఉన్నందున నూతన బ్లాక్‌లను కేటాయించాలని, ఎందుకంటే 134 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగి అందులో గడిచిన రెండు దశాబ్దాల కాలంగా ప్రతి సంవత్సరం ఉత్పత్తి లోఖ్యాలను అధిగమించి వేల కోట్ల రూపాయలు లాభాలు అర్జిస్తున్న సింగరేణి సంస్థ అన్ని విధాల అర్హత కలిగి ఉందని సింగరేణి కాలరీస్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా వాధిస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలానికి పెట్టిన 144 బొగ్గు బ్లాక్‌లలో ఇప్పటికే మన సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న కోయగూడెం బ్లాక్ అరవింద్ కోల్ బ్లాక్ అనే నూతన బొగ్గు ఉత్పాదక సంస్థకు కేటాయించడాన్ని సింగరేణి సంస్థతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. ఇందుకోసం సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ఉద్యమాలు తారాస్థాయిలో కొనసాగుతున్నాయి. సింగరేణి సంస్థ ఆధీనంలోని ఈ నాలుగు బొగ్గు బ్లాక్‌లను బేషరతుగా సింగరేణి సంస్థకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆ నాలుగు బ్లాక్‌లను సింగరేణికి అప్పగించాలి**

సింగరేణి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్ని హంగులు, అనుభవం ఉన్న సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థను కాదని నూతన బొగ్గు ఉత్పాదకత సంస్థలకు అత్యధిక బొగ్గు ఉన్న బ్లాక్‌లను కేటాయించడం పట్ల బొగ్గు రంగ పరిశ్రమ కార్మికులు మాత్రమే గాకుండా అన్ని రకాల కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ 2,30,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న సింగరేణి సంస్థను కాదని ఇతర నూతన సంస్థలకు బొగ్గు బ్లాక్‌లను విరమించుకొని వెంటనే సింగరేణి సంస్థకు, శ్రావణపల్లి, కోయగూడెం, సత్తుపల్లి, కల్యాణ్ ఖని బ్లాక్‌లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఈ బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేలం వేయడాన్ని కూడా రాజకీయ ఎత్తుగడ అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారని ఆయన అన్నారు.

# వైన్ షాపుల వద్ద అబ్కారీ నిఘా

(మొదటి పేజీ తరువాయి..)

అయితే గత అనేక నెలలుగా మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి యంఅర్‌పి రేటుకంటే అదనంగా 20శాతం రేటుతో బెల్ట్ షాపులకు సరఫా చెయ్యడం బెల్ట్‌షాపులలో మరో 20శాతం అదనంగా అమ్మకాలు చెయ్యడంతో మద్యం సేవించే వారికి యంఅర్‌పి కంటే 40శాతం అదనపు రేటుతో తాగాల్సి వస్తున్నది. బెల్ట్‌షాపులో 40శాతం అదనపు రేటుతో తాగలేని పేద మద్య తరగతి వాళ్లువైన్‌షాపుకు వచ్చి మందు అడిగితే లేదనేది సమాదానం. ఇక్కడ దొరకని మందు బెల్ట్ షాపులో ఎలాదొరుకుతుందని ప్రశ్నిస్తే సమాదానం ఉండదు ఒకవేళ్ల గర్షణ పడితే అబ్కారిశాఖ, పోలీస్ శాఖ వైన్స్‌యజమానులకే అనుకూలంగా ఉండి కేసులు పెడతామని బెదించడం దీంతో ఇక చేసేది లేక మద్యం నుండి బైటపడలేక బానిసలైన మద్యం ప్రియులు అప్పుచేసి అదిక రేట్లకైనా తాగూతూనే ఉన్నారు. దనికులు తాగే మందు మాత్రం వైన్స్‌లో ఉంటుంది. కాని మద్యతరగతి వారు సేవించే ఓసి, ఓఎబి, ఐబిలు ఎక్కువమందిఅంటే 100లో 80 శాతం ఈ ముందునే తాగుతారు. దీనినే బెల్ట్‌షాపులకు20శాతం అదనంగా సరఫరాచేసి బారిగా లాబాలు గడిస్తున్నారు. ఐబి క్వార్టర్ యంఅర్‌పి రేటు రూ 190కాని బెల్ట్ షాపుకు210కి ఇవ్వగా బెల్ట్‌షాపువాళ్లు 230కిఅమ్మకాలు చేస్తున్నారు. అట్లనే ఓసి 160రేటు వైన్స్‌వాళ్లు ఇచ్చేది 180 బెల్ట్‌షాపులో 200రూపాయలు అట్లా ప్రతి మందుమీద ఇదే పద్దతులలో జిల్లాలోని దాదాపు అన్నిమండలాలలో ఇదే పరిస్తితి ఒక్క మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో మాత్రం యంఅర్‌పి రేటుకే అమ్మకాలు జరుతున్నాయి. ఇక పెద్దగూడురో మాత్రం వైన్‌షాపు యజమానులమద్య ఐక్యత కుదరక పోవడంతో అక్కడ కూడా యంఅర్‌పి రేటుకే అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఎక్కడైతే సిండికేట్‌గా ఏర్పడ్డారో అక్కడ నిలువు దోపిడి జరిగింది. దీనికి ఇంత కాలం జిల్లాలోని అబ్కారి శాఖ పూర్తి సహకారం అందించడం వల్లనే దిగ్విజయంగా మూడుపువ్వులు అరుకాయలుగా కలిసి వికసించాయి. అయితే జిల్లాలోని వివిద రాజకీయపార్టీలు నేరుగా కలెక్టరుకు గ్రీవెన్స్‌లో వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు చేపట్టలేదు అట్లనే అబ్కారి శాఖ అదికారికి కూడా చెప్పినా ఏలాంటి మార్పు జరగలేదు. యుదావిదిగానే అదనపు రేట్లతోఅమ్మకాలు కొనసాగించడంతో ఇక లాభం లేదనుకున్న పార్టీలు అదేవిదంగా మద్యం ప్రియులు ఈఅదనపురేట్ల తోపాటు జిల్లాఅబ్కారి శాఖ

కుమ్మక్కు అయిన విషయాన్ని హైదరాబాద్‌కు పిర్యాదు చెయ్యడంతో తీగలాగితే డొంక కదిలింది పిర్యాదులో వాస్తవాలు ఉండటంతో రంగంలోకి దిగిన ఎన్‌పోర్స్‌మెంటు అదికారులు నిగ్గుతేల్చడంతో మెదటి వికెట్‌గా సిఐను సస్పెండ్ చేశారు. వెంటనే బయ్యారం కనదుర్గా, కురివిలో మీనాక్షిలో అదికదరలకు అమ్మకాలు చేస్తుండటంతో అరెండు వైన్‌షాపులను సీజ్‌చేశారు. పిర్యాదులు అదికంగా రావడంతో రంగంలోకి దిగిన ఎక్స్‌జ్ శాఖ అదికదరలకు అమ్మకాలు కొనసాగిస్తున్న వైన్‌షాపుల వద్ద అబ్కారి పోలీస్‌నే కాపలాగా పెట్టి అదనపురేట్లు కాకుండా యంఅర్‌పి రేటుకే అమ్మేవిదంగా అక్కడే ఉండి అమ్మకాలు చేయిస్తున్నారు. అట్లను బెల్ట్ షాపులకు ఇవ్వకుండా కూడా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈఅదనపు రేట్లు అమ్మే మండలాలు గార్ల, డోర్నకల్ ,బయ్యారం, కొరవి, చిన్నగూడూరు, తొర్రూర్ ,కేసముద్రం, నెల్లికుదురు, దంతాలపల్లి, మరిపెడ, కొత్తగూడ, తదితర మండలాలో అదనపు రేట్లతో అమ్మకాలు చేస్తునన్నారనే విషయం పైస్థాయి అదికారులకు పిర్యాదులు అదండంవల్లనే ఈదాడులు చెయ్యడంతోపాటు యంఅర్‌పి రేటుకే అమ్మేవిదంగా చర్యలు తీసుకున్నారనే అబిప్రాయం వ్యక్తమవుతుంది పై అదికారలు స్పందించి దాడులతో పాటు యంఅర్‌పి రేటుకే అమ్మేవిదంగా చర్యలు తీసుకోవడంపట్ల మద్యం ప్రియులు కృతజ్ఞతలు తెలిపారు.




# మండలంలో ప్రభుత్వ విఫ్ రేగా విస్తృత పర్యటన

పినపాక, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని గోపాల్‌రావుపేట, పినపాక గ్రామాలలో రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గడ్డంపల్లి గ్రామంలో రూ.14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించుకున్న మూడు సీసీ రోడ్లుతో పాటు రెడ్డిపాలెం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లును ఏడూళ్ళ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో రూ.20లక్షలతో నిర్మించుకన్న సీసీ రోడ్లను ప్రారంభించారు. పంచాయతీలో నూతనంగా ఆధునికరణతో నిర్మించిన బస్టాండ్, గ్రంథాలయాలను ప్రభుత్వ విఫ్ రేగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్ సారధ్యంలో పట్టణాల అభివృద్ధి కాకుండా మారుమూల గ్రామాలలో సైతం మౌళిక వసతులు కల్పిస్తూ ప్రజలకు కావాల్సిన రహదారులు, విద్య, వైద్యం, మంచినీరు ఉచితంగా అందించడమే కాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతూ గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి సీఎం కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి పేద, మధ్యతరగతి ప్రజల కోసం అమలుపరచడం జరుగుతుందన్నారు. రైతులు కోసం రైతు బంధు, రైతు భీమాతో పాటు గిట్టుబాటు ధరలు అందించడమే కాకుండా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందనాన్నరు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి పెద్దపీట వేస్తూ సీఎం కేసిఆర్ అత్యధిక నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పనులను చేపట్టడమే కాకుండా గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పల్లెలో వైకుంతధామాలు, పల్లె ప్రకృతి వనాలతో, డంపింగ్‌యార్డ్‌లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించడమే కాకుండా అన్ని విధాలుగా ప్రభుత్వం కృషి చేస్తున్నదాన్నారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తుందని అన్నారు. అందుకోసం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నారని, అదేవిధంగా సీఎం కేసిఆర్ చొరవతో పినపాక నియోజకవర్గంలో అన్ని గ్రామాల అబివృద్ధికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటిఆర్ ఆర్గ నిర్దేశకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఏసీఎస్ చైర్మన్ రవిశంకర్, వర్మ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు కోరం రజిని, బాడిస మహేష్, మొగిలిపల్లి నరసింమారావు, ఎంపీటీసీలు సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కొల్లేటి భవాని శంకర్, దాట్ల వాసుబాబు, బుల్లి బాబు, ముక్కు వెంకట నర్సారెడ్డి, అధికారులు, తహసిల్దార్ ఉషాశారద, ఎంపీవో మత్తిని శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసులు, ప్రభుత్వ శాఖల అధికారులు పార్టీ అభిమానులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జీసీసీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ కర్ణాటి వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసుతుల తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చే రైతులు తాలు, గింజలు, పొల్లు లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తేమ తప్పని సరి 17 శాతం లోపు ఉంటే రైతుల నుంచి మొత్తం ధాన్యం సేకరిస్తామని, రైతులు నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు విజ్ఞప్తిచేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని, క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు, సంభందిత పట్టాపాస్ పుస్తకం లేని రైతులు ఆందోళన చెందవద్దని పాస్‌బుక్ లేక పోయినా వ్యవసాయ అధికారి వద్ద నుంచి దృవికరణ పత్రం తీసుకు వస్తే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఏగ్రేడ్ రకం రూ.2060 కామన్ రకం రూ.2040 ధర నిర్ణయించి నట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఇబ్బంది రాకుండా చూడాలని జీసీసీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఉషాశారద, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# పివిఎన్ఆర్ ఉపరితల గనిపై ఉన్నత స్థాయి పరిశీలన

**భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా పరిధిలోని వెంకటాపురం ఓసీపీ విషయంలో గురువారం అర్కిలాజీకల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఉపరితల గనిలో జరిగే పని విధానాలను, బొగ్గు వెలికితీతకు ఉపయోగపడే యంత్రాలు, అదే విధంగా ఓబి పనులకు సంబంధించిన విషయాలను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు వివరించారు. ఇందులో భాగంగా వెంకటాపురం ప్రాజెక్టు పరిసరాలను, ఉపరితల గని ప్రాజెక్టుకు సంబందించిన బ్లాస్టింగ్ వైబ్రేషన్ తీవ్రత తదితర అంశాలపై పరిశీలన చేశారు. ప్రాజెక్టుకు సంబందించిన రిపోర్టును జీఎం శ్రీనివాసరావు ఆర్కిలాజీకల్ అధికారులకు అందజేశారు. రామప్ప దేవాలయంకు 5.5 కిలో మీటర్ల దూరంలో ప్రాజెక్టును చేపడుతున్నందున సుప్రసిద్ధ రామప్ప దేవాలయంకు బ్లాస్టింగ్ వైబ్రేషన్ తీవ్రత ఏ విధంగా ఉంటుందనే విషయాన్ని వివరించారు. ఈ బృందంలో జీఎం ఎన్విరాన్‌మెంట్ గణపతి, డాక్టర్



మహేశ్వరి, డాక్టర్ స్మీత ఎస్ కుమార్, కృష్ణచైతన్య, రోహిణి, ఐవిఎం శర్మ, ఎం మల్లేశం, ఏరియా సర్వే ఆఫీసర్ రాజగోపాల్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ క్రిష్ణప్రసాద్ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## బైక్ అదుపుతప్పి ఒకరి మృతి

**భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణంకు చెందిన అలువాల సమ్మయ్య (50) బైక్ అదుపుతప్పిన సంఘటనలో మృతి చెందాడు. మృతుని కుమారుడు అలువాల వరుణ్ సందేశ్ పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వ్యక్తిగత పనినిమిత్తం బుధవారం రేగొండ మండలం కోడవటంచ గ్రామానికి వెళ్లిన అలువాల సమ్మయ్య తిరిగి రాత్రి 11 గంటలకు బైక్‌పై ఇంటికి తిరిగివస్తున్న క్రమంలో మండలంలోని కొత్తపల్లి (ఎస్ఎం) శివారు మూలమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన గల బండారాయిని గుద్దుకొని తలకు బలమైన గాయాం కావటంతో అక్కడికక్కడే మరణించినట్లు పిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా అలువాల సమ్మయ్య మృతి పట్ల ప్రవేట్ టీచర్స్ అసోసియేషన్‌కు చెందిన నాయకులు దిగ్రాంతి వ్యక్తం చేశారు.

# మన ఊరు మనబడి పనులు వేగవంతం చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**ఖమ్మం,డిసెంబర్ 8, ప్రభాతవార్త ః**

మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యాశ్శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి కలెక్టర్‌లను ఆదేశించారు. మన ఊరు మనబడి కార్యక్రమం పనుల పురోగతిపై గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, టీఎస్ఈడబ్ల్యు, ఐడీసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాఅటి కరుణ, పాఠశల విద్య సంచాలకులు శ్రీదేవసేనలతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... మొదటి దశలో చేపట్టిన 9123 పాఠశాలలో 30 లక్షల కంటే అదిక వ్యయం ఉన్న పాఠశాలలో కేవలం 15శాతం మాత్రమే గ్రౌండ్ అయ్యాయని, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నామినేషన్ పద్ధతిలో సదరు పాఠశాల పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలంలో 2మోడల్ పాఠశాలలను ఎంపిక చేసుకున్నామని, డిసెంబర్ నెలాఖరు వరకు రాష్ట్ర వ్యప్తంగా 1200పాఠశాలలను ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. మోడల్ పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, 10శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగిస్తూ పచ్చదనం పెంపోందిలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 1200 మోడల్ పాఠశాలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాయని, క్షేత్రస్థాయిలో రెడ్కో అదికారులకు అవసరమైన సహకారం అందించి పూరినత చేయాలన్నారు. మన ఊరు మన బడి సంబంధించి ఉపాదఇ హామీ కింద చేపట్టిన పనుల వివరాలు అందిసేనత వెంటనే నిధులు విడుదలవుతాయని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... జిల్లాలో మొదటి విడతలో 426 పాఠశాలలు ఎంపిక చేసి 423పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేశామన్నారు. మిగిలిన 3పాఠశాలల్లో పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రూ. 58కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చినట్లు ఆయన అన్నారు. జిల్లాలో 21మండలాలు, 4మున్సి పాల్టీలు ఉన్నట్లు, 60పాఠశాలల్లో 10పాఠ శాలల్లో పెయింటింగ్ పనులు పూర్తి అయినట్లు, 12పాఠశాలలో ప్రగతిలో ఉన్నట్లు డిసెంబర్ కల్లా పూర్తి కానున్నట్లు తెలిపారు. 100పాఠశాలల్లో రీడింగ్ కార్నర్స్, లైబ్రరీల ఏర్పాటుకు గుర్తించినట్లు, పనులు వెంటనే గ్రౌండింగ్ చేస్తున్నట్లు ఆయన అన్నారు. డ్యూయల్ డెస్క్, గ్రీన్ బోర్డులు పాఠవ్శాలలకు పంపిణీ చేయనున్నట్లు, పాత పర్నీచర్ విషయమై నిబంధనల మేరకు చర్యలు చేపడతామన్నారు. వచ్చే మార్చి కల్లా అన్ని పాఠశాలల్లో పనులు పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, ఇఇలు చంద్రమౌళి, శ్యామ్‌ప్రసాద్, కృష్ణాలాల్, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

### -రోహిత్‌రాజ్ ఐపిఎస్



**భద్రాచలం ప్రభాతవార్త:**

గ్రీన్ భద్రాద్రి భద్రాచలం వారి ఆధ్వర్యంలో కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విచ్చేసిన ఏఎస్పి రోహిత్‌రాజ్ ఐపిఎస్, సిఐ నాగరాజరెడ్డిలు మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాల నుండి నిరంతరం మొక్కలు నాటుతూ పచ్చని భద్రాద్రి సాదనే పరమావధిగా కృషి చేస్తున్న గ్రీన్ భద్రాద్రి వారి సేవలు అభినందనీయమని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి వారి ఇండ్లలో మొక్కలు నాటి సంరక్షించాలనే, గ్రీన్ భద్రాద్రి వారు నాటిన మొక్కలు తమవంతు కర్తవ్యంగా నీరు పోసి బ్రతికించుకోవాలని, మానవ మనుగడ మొక్కలతోనే ముడిపడి ఉందని, గ్రీన్ భద్రాద్రి వారితో భద్రాచలంలోని ప్రతి పౌరుడు భాగస్వాములై మొక్కలు పెంచటంలో చేయుతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, కార్యదర్శి నాగభూషణం, గౌరవాధ్యక్షులు భూపతిరావు, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరేళ్ళ నరేష్, బిర్రు సుధాకర్, తంగేటి కృష్ణ, బండారు తిలక్, పూసం రవికుమారి, యూబి రోడ్ వ్యాపారస్తుల అధ్యక్షులు లంకా వెంకటేశ్వరరావు, భరత్‌కుమార్, ఖాదర్ మాస్తాన్, ఆరీఫ్, బబ్లూ, రాకేష్ గుప్తా, శ్యామ్, చిన్నారెడ్డి

## ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ గౌతమ్



***ఖమ్మం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :***

ఆధార్ సమీకరణ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 18సంవత్సరల లోపు ఆధార్ నమోదు, సమీకరణలు 100శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. 5 నుండి 15సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు ఆధార్ కేంద్రాలలో సమీకరణకు ఏలాంటి చార్జీలు ఉండవని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలను పొందాలనుకునే వారు ఆధార్ సమీకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పుట్టిన పిల్లలకు ఆధార్ పొందేలా ఆస్పత్రుల్లోనే చర్యలు చేపడుతున్నట్లు అన్ని ఆస్పత్రులలో ఈ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, పఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి 100శాతం పూర్తి కార్చాచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, యుఐడీఏఐ హైదరాబాద్ ప్రాజెక్టు మేనేజర్ జి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అదికారిణి డా॥ బి మాలతి, జిల్లా సంక్షేమ అదికారిణీ సంధ్యారాణి, పోస్టల్ సూపరింటెండెంట్ బి రవికుమార్, ఏసీపీ ప్రసన్నకుమార్, ఆర్ఎంవో రాజశేఖర్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



## మహిళలకు రక్షణ కల్పించడమే జిల్లా పోలీస్ ప్రధాన ధ్యేయం

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**

లింగ వివక్షత రహిత సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని, అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. జిల్లా షీటీం ఆధ్వర్యంలోని పట్టణంలోని ప్రకాశం స్టేడియం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన లింగ వివక్షత రహిత ర్యాలీని ఎస్పీ ప్రారంభించారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొంటున్న లింగ అసమానత సమస్యలపై లింగ వివక్షత రహిత సమాజాన్ని నిర్మించడం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి భారతదేశాన్ని అగ్రస్థాయిలో నిలబెట్టడానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, టూటౌన్ సీఐ రాజు, త్రీ టౌన్ సీఐ అబ్బయ్య, సీడీపీవో కనకదుర్గ, డీసీపీవో హరికుమారి, సఖి కో ఆర్డినేటర్ శుభశ్రీ, దిశ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి, మై చాయిస్ ఫౌండేషన్ నిర్వాహకురాలు సింధు, ఇంటర్నేషనల్ తైక్వాండో ప్లేయర్ సింధు తపస్వీ, చైల్డ్‌లైన్ మెంబర్ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## టిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

### - మండల ఇంచార్జి అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి

రాయపర్తి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



టిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మండల ఇచంఅర్జి అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కొండూరు గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, గ్రామ పార్టీ ఇంచార్జీ బాషబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు (150 ఓటర్లకు ముగ్గురు ఇంచార్జీలను నియమించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, కోలన్‌పల్లి పీఎసీఎస్ చైర్మన్ జక్కుల వెంకటరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, మార్గం సారంగం, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్‌రెడ్డి, సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి చిర్ర ఉపేంద్ర, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి నేరేళ్ల మోహన్, పార్టీ ముఖ్య నాయకులు, వార్డు నెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఛలో డిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

రాయపర్తి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ భూక్య రాజారాంనాయక్ ఆధ్వర్యంలో తెలంగాణలో ట్రైబల్ యూనివర్సిటీని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12, 13 తేదిలలో గిరిజన శక్తి ఆధ్వర్యంలో చలో డిల్లీ పోస్టర్‌ను ఎంపిపి జినుగు అనిమిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉండటి సతీష్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామచందర్, గిరిజన శక్తి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ దేదావత్ ఉపేందర్‌నాయక్, జగన్‌నాయక్, భూక్యా లక్ష్మీనాయక్, మోహన్‌నాయక్, సంకినేని ఎల్లస్వామి, గారే కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామికి ఘనంగా అభిషేకాలు

కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:

18 మెట్లతో వెలిసి అపర శబరిమలగా పేరుగాంచిన కొత్తగూడెం రైటర్‌బస్తీలోని శ్రీ ధర్మశాస్తా ఆలయంలో గురువారం మండల పూజను ప్రారంభించారు. ఇందులో భాగంగా అయ్యప్పస్వామికి మహాభిషేకం, మాలికాపురుత్తమ్మకు కుంకుమార్చన, అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం, అన్నాభిషేకం తదితర పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి స్వామి తెలిపారు. ఈ మండల పూజా కార్యక్రమాల్లో పాల్గొని అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.





## అక్రమంగా చేపట్టిన నియామకాలు రద్దు చేయాలి

కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:



కాంట్రాక్టు పద్దతిలో ఇటీవల అక్రమంగా చేపట్టిన నియామకాలు రద్దు చేయాలని, అక్రమ పద్దతిలో నియామకాలు చేపట్టిన కాంట్రాక్టర్‌పై, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం జిల్లా ప్రధాన ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. ఇటీవల కొత్తగా కాంట్రాక్టు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ కొంత మంది అధికారులతో కలిసి గతంలో 90 మంది లోపు ఉన్న కార్మికులకు ఇప్పుడు అక్రమ పద్దతిలో 140 మందికి పైగా నియామకాలు చేపట్టారని, సదరు నియామకాలపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండం మల్లికార్జున్‌రావు, సాయి, నాగుల రవికుమార్, విజయ, అనీత, సునీత పాల్గొన్నారు.

## బాక్సింగ్ జిల్లా జట్టు ఎంపిక

కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో బాక్సింగ్ జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించారు. ఆదిలాబాద్‌లో ఈ నెల 10, 11 తేదీల్లో జరిగే బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొంటారని చెప్పారు. 47 కేజీల విభాగంలో సాయి రోహిత్, 54 కేజీల విభాగంలో భారత్, 56 కేజీల విభాగంలో పవన్ కల్యాణ, 59 కేజీల విభాగంలో వరుణ్, 62 కేజీల విభాగంలో ఆకాష్, 65 కేజీల విభాగంలో ధనుంజయ్, 70 కేజీల విభాగంలో భరద్వాజ్, 74 కేజీల విభాగంలో రవీందర్ నాయక్, 80 కేజీల విభాగంలో తిరుపతి రాయుడు, 95 కేజీల విభాగంలో రేవంత్‌లు ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

## కాంగ్రెస్ గెలుపుపట్ల హర్షం

పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:



హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం వచ్చిందని, 2023లో ఖచ్చితంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## జేవీఆర్‌వోసీ ఉద్యోగులను కలిసిన రజాక్

కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీ ఉద్యోగులతో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ష్టేడేలు, మౌలిక సదుపాయాలు, సీహెచ్‌పీ ఉద్యోగుల యార్డింగ్‌లు, ఇన్సెంటీవ్ విషయంలో ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటాచారీతో మాట్లాడారు. వారు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జేవీఆర్ మూర్తి, చెన్నకేశవరావు, గణపనేని శ్రీనివాసరావు, ఉపేంద్రాచారీ, కూనం వెంకటేశ్వర్లు, కంచె శ్రీనివాస్, శ్రీధర్, సందీప్, బానోత్ శ్రీనివాస్, కోటి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా వర్కర్ల జిల్లా మాహాసభను జయప్రదం చేయండి

చంద్రుగొండ, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:



ఈ నెల 18వ తేదీన టేకులపల్లి మండల కేంద్రంలో కస్తూర్బా నాన్ టీచింగ్ వర్కర్ల జిల్లా మహాసభ జరుగుతుందని, ఈ వమాసభకు అధిక సంఖ్యలో వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సారంగపాణి పిలుపునిచ్చారు. చంద్రుగొండ కస్తూర్బా స్కూల్‌లో జరిగిన ప్రచారంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ వస్తే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్లే ఉండటానికి ఉండరు అని చెప్పిన తెలంగాణ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అందులో భాగంగానే జింగ్ వర్కర్లని పర్మిట్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, ఎదులాపురం గోపాలరావు, మోత్కూరి మల్లికార్జున్‌రావు, కేజీబీవీ వర్కర్స్ సోనీ, లక్ష్మీ, విమల, సరళ, రాధమ్మ, పద్మ, భవాని, కుమారి, కళావతి, కాంతమ్మ, నాగమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ వరంగల్ సాధ్యం

## - ప్రభుత్వ చీఫ్ దాస్యం భాస్కర్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ వరంగల్ సాధ్యమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అభిప్రాయపడ్డారు. గురువారం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో గల పద్మశ్రీ డా.నేరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో మహానగరపాలక సంస్థ అడ్మినిస్ట్రేటీవ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఆస్కీ) భారత గ్రామ నవ నిర్మాణ సంస్థ (మారి) సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక అవగాహన కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ప్రభుత్వ చీఫ్‌విప్ పాల్గొని ప్రారంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం ఉత్తర్వులు తీసుకొచ్చినప్పటికి ప్రజా భాగస్వామ్యంతోనే విజయం అవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో కార్పొరేటర్లకు ఆస్కీ ఆధ్వర్యంలో సానిటేషన్ సంబంధ అంశాలపై శిక్షణ ఇప్పించారని, 2010 అక్టోబర్ 2 నుండి ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిర్మూలించడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో నగరానికి 62వ ర్యాంకు రావడం జరిగిందని తద్వారా కార్పొరేషన్‌కు రూ.6లక్షల అవార్డు కూడా దక్కిందని ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ్యుడిగా తాను అసెంబ్లీ ఆవరణంలో ప్లాస్లిక్ నిషేదానికి చొరవ చూపించడం జరిగిందని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు నివసించడం జరుగుతుందని అందరి ఆలోచనలకు అనుగుణంగా వారి సంక్షేమమే ద్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని, ప్రజలు తమ హక్కులతో పాటు బాధ్యతను కూడా సమంగా తీసుకోవాలని, నగర పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వపరంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కాలనీ వాసులు వాటిని పరీక్షించుకోవాలని, తన నియోజకవర్గ పరిధిలో ఖాళీ ప్రాంతాన్ని గుర్తించి రీసైక్లింగ్ మెటీరియల్‌తో పార్క్ ఏర్పాటుకు చర్యలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్కి డైరెక్టర్ ప్రొ.శ్రీనివాసచారి, మారి సంస్థ అధ్యక్షులు మురళి, వల్లంపట్ల నాగేశ్వరరావు, సుధాకర్, పుల్లూరి రతన్‌సింగ్, పురుషోత్తం, పరికిపండ్ల వేణుగోపాల్, అనితా రెడ్డి, కేశవరెడ్డి, ప్రొ.వెంకటేశ్వర్లు, ఆస్కి పిఎంయూ రాజ్‌మోహన్, డా.స్నేమలత, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తాడి కార్పొరేషన్ ఆర్ధిక సహాయం




**ధర్మసాగర్ ప్రభాతవార్త డిసెంబర్08:**

ఇటీవల తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు పడి మరణించిన పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన గీత కార్మికుడు మోడం ధనుంజయ గౌడ్ కుటుంబానికి తాడి కార్పొరేషన్ నుండి 25 వేల చెక్కు పంపిణీ గురువారం బీసి కార్పొరేషన్ అధికారులు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్బంగా తెలంగాణ గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్నే వెంకట నరసయ్య మాట్లాడుతూ ధనుంజయ గౌడ్ మరణం అతని కుటుంబానికే కాకుండా గీత కార్మికులందరికి ద్గిగ్బ్రాంతిని కటిగించిందని అన్నారు. గీత వృత్తి శాస్త్రియ పరిశోధనలు చేసి అధునికరించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా వృత్తిపై గీత కార్మికులకు భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బీసి వెల్ఫేర్ అభివృద్ధి అధికారి శంకర్య గౌడ్ సాంబయ్య గౌడ్ కార్యదర్శి మెరుగు విరస్వామి జిల్లా సహాయ కార్యదర్శి మీడియా ఇంచార్జ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ బొనగాని యాదగిరి గౌడ్ కేజికెఎస్ జఫర్గడ్ మండల అధ్యక్షుడు గడ్డం రాజు గీత పారిశ్రామిక సహకార సంఘం పెద్ద పెండ్యాల అధ్యక్షులు బత్తిని రవిందర్ గౌడ్ కోశాధికారి చిర్రా శ్రీనివాస్ గౌడ్. బత్తిని యాదగిరి. బత్తిని రాజమల్లు. చిర్రా రాములు. బత్తిని లక్ష్మయ్య. చిర్ర పెద్దన్న. చిర్ర సోమన్న. బత్తిని రాజకుమార్ గౌడ్. బత్తిని విజయ్. బత్తిని రమేష్. పబ్బ వంకట్ నర్సు, పబ్బ యాదగిరి, మొడెం రణధీర్, చిర్ర మల్లేష్, చిర్ర దీపక్, చిర్ర లక్ష్మయ్య, గీతా కార్మికులు తదిదరుతు పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ కార్యక్రమం



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్08:**

ఖిలా వరంగల్ మండలం మామునూర్ లోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలో పెరటి కోళ్ల పెంపకం పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో డా.రాజన్న కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మహిళలు పిల్లలు పోషకాహర లోపంతో బాధపడుతున్నారు. ఈ పురుష కాహరలోపన ముఖ్యంగా మాంసకృత్తులు తక్కువ తీసుకోవడం వలన కలుగుతుంది. దానిని నివారించాడనికి పీవీ నరసింహరావు పశువైద్య విశ్వవిద్యాలమం రాజ శ్రీ కోళ్లను అబివృద్ధి చేయడం జరిగింది. రాజశ్రీ కోళ్లను ముదురు రంగులో ఉండి అధిక రోగనిరోధక శక్తిని కతిగా ఉంటాయి. రాజశ్రీ కోళ్లను మాంసం గుడ్లు కోసం ఈ కోళ్ల గ్రామిణ ప్రాంతంల్లో పెంచుకోవడానికి అనుకులమైనటువంటివి అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సాయి కిరణ్ రాజు గణ్‌ష్ జాంబవ రైతు ఉత్పత్తిదారుల సంఘం మేనేజింగ్ డైరెక్టర్ బ్రహ్మం కోఆర్డినుటర్లు సుల్తాన్య రాజు పాల్గొన్నారు.

## పల్లాను కలిసిన అమర్ సింగ్ దంపతులు



**వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 08:**

తెలంగాణ సర్కార్ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని పూర్తి అధికారులతో మరో రెండు సంవత్సరాల పదవి కాలన్ని పొడిగించిన సందర్బంగా కుమ్మరి పేట మూజి సర్పంచ్లు పాద్య అమర్సింగ్ పద్మ దంపతులు గురువారం ఆయనను హైదరాబాద్‌లో కలిసి అబినందనలు తెలియ జేశారు. రాష్ట్ర రైతుబంధు చైర్మన్ విశ్వసనీయ పనితీరుకు నిదర్శనమే ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పదవి కాల పరిమితిని కెసిఆర్ పెంచారని అందుకే మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

# బిజెపి శ్రేణులు ఆధ్వర్యంలో సంబరాలు




**ప్రభాతవార్త,**

గుజరాత్ లో బిజెపి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా వరంగల్ తూర్పు బిజెపి శ్రేణుల అధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరంగలో చౌరస్తలో బాంబులు కాల్చి స్వీట్లు పంచి వాయి ధ్యలతో కొళాహాళం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుజరాత్ విజయం దేశంలో బిజ ాపికి ప్రతిష్టను శ్రేణులో నూతన ఉత్సహన్ని నిపిందని అన్నారు. ఇద్దే పద్దతిలో రాన్నున రాహుల్లో తెలంగాణలో బిజెపి గెలుపు కాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష లు కొండేటి శ్రీధర్ వరంగల్ తూర్పు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు జిల్లాప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ఉపాధ్యాక్షులు రాసు శిల్ప కనుకుంట్ల రంజీత్ ఎరుకల రఘునారెడ్డి జిల్లా అధికారి ప్రతినిధిలు మార్టిన్ లూథర్ గట్టి కొప్పుల రాంబాబు ప్రచార కార్యదర్శి బైరి శ్యామ్ సుందర్ పుప్పాల శ్రీను చేంచే కేశవ్ ఆపరూప రజినీష్ నేత డివిజన్ నాయకులు కందిమల్ల మహేష్ కోట సతీష్ కూచన క్రాంతి పాల్గొన్నారు.




## నోబుల్ శాంతి బహుమతి గ్రహీత పర్యాటన



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

నోబుల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యర్ధి ఈ నెల 18, 19 తేదిలలో హనుమకొండ పట్టణంలో పర్యటిస్తారని రాష్ట్ర ప్రభుత్వ చీఫన విప్ వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ వినయ్‌భాస్కర్ ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ బి. వినోద్‌కుమార్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. నోబుల్ అవార్డు గ్రహిత కైలాస్ సత్యర్ధి జిల్లా ప్యరటన విజయవంతం చేయాలని అన్నారు. స్కూల్ విద్యార్థులకు బాలకార్మిక వ్యవస్థ, హక్కులపై ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, సీపీ రంగనాథ్, హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు రాజీవ్‌గాంధీ హనుమంతు, గోపి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఈవోలు అహమ్మద్, వాశాంతి, కూలాస్ ఫౌండేషన్ ప్రతినిధి, చందన, మున్సిపల్ విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ రాజకీయ చరిత్రలో బిజెపిది ఆల్‌టైం రికార్డు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

గుజరాత్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా 7వ సారి బిజెపి ఘన విజయం సాధించడం పట్ల గురువారం హన్మకొండ చౌరస్తాలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. భారీగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సంబరాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి డాక్టర్ విజయ రామరావు, మాజీ ఎమ్మెల్యే మర్తినేని దర్మారావు, రాష్ట్ర నాయకుడు చాడ శ్రీనివాస్‌రెడ్డి, గురుమూర్తి, శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలుపర్చాలి

**నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ పిలుపునిచ్చారు. శుక్రవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) ఎంసిపిఐ(యు) నర్సంపేట పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జన్ను జమున అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుత ఏరు దాటే దాక ఒడ మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్లు ఎన్నికల ముందు ప్రజల ఓట్ల కోసం ఎన్నో ఆశాజనకమైన




హామీలు ఇచ్చిన బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించి ప్రజలపై భారాలు మోపడమే పనిగా పాలన కొనసాగిస్తున్నాయని ఈ క్రమంలో పేద ప్రజలకు ప్రజానీకం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓట్లు సీట్లు అధికారం అవినీతి డబ్బు కోసం తప్ప ప్రజా సమస్యలు విస్మరించారని ఎద్దేవా చేశారు. పట్టణ ప్రాంతంల్లోని నిలువ నీడ లేని పేదలు నివాస స్థలాలు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ఎంతో ఎదురుచూస్తున్న ఫలితం కనబడడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజా ఉద్యమాలు చేపట్టాల న్నారు. అందులో భాగంగా ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు ఆందోళనలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బాధిత ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ నాయకులు, గణిపాక బాబు, సురేష్, మాట్ల సుధా అనిల్, మహేష్, యాకయ్య, మల్లేష్, అప్సర బింధుల తో పాటు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాల్వల పూడిక తీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**ఖానాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

పాఖాల సరస్సు క్రింద ప్రధాన కాల్వలు అయినా తుంగబందం, సంగెం, జాలుబందం, పసునూరు కాల్వలో జరుగుతున్న పూడికతీత పనులను గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ సంవత్సరం లేని విధంగా ఈ సంవత్సరం రబీ తైబంది అత్యధిక సాగు ఇస్తున్నామని సాగునీటిని ఎలాంటి అవంతరాలు లేకుండా కాల్వల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రైతులందరు డిసెంబర్ 15 వరకు నార్లు పోసేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ 10 తర్వాత కాల్వల ఆదునీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని ఎట్టి పరిస్థితుల్లోను నీటి విడుదల నిలిపివేయడం జరుగుతుందని రైతులందరు దీనికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, సర్పంచ్ ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన రైస్‌మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి



**నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న రైస్‌మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అనేక అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు వేస్తుందని రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను నిర్వీర్యం చేస్తూ రైస్ మిల్లర్లకే పూర్తి అధికారాలు ఇచ్చినట్లు ప్రభుత్వం అధికార యంత్రాంగం వ్యవహరించడం వల్ల రైస్ మిల్లర్ల ఆగడాలకు అడ్డులేకుండా పోయిందని ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు మండలం లోని ఇటుకాలపల్లి గ్రామంలో వందలాది మంది రైతులతో కలిసి 365 నేషనల్ హైవేపై సుమారు నాలుగు గంటల పాటు రాస్తారోకో చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టి ప్రభుత్వమే ప్రతి గింజను కొంటామని చెప్పి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించి రైతులకు ప్రభుత్వం మద్దతు ధరను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పి అవి మాటలకే పరిమితమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, అంబాల రామ్‌గోపాల్, సుంకరబోయిన ఐలయ్య, చల్లా నాగిరెడ్డి, కొమురయ్య, సారయ్య, మల్లికార్జున్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మాచర్ల రాజేందర్, రాపాక సందీప్, దయ్యాల వెంకన్న, మూసిన మాధవ్, కేఎస్ఆర్, బొడ్డు వీరన్న, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు డా. విజేందర్, జిల్లా బిజెవైఎం కార్యదర్శి జీ.శ్రీకాంత్, బిజెవూఎం మండల అధ్యక్షుడు కే. అనిల్‌కుమార్‌గౌడ్, సీహెచ్ శ్రీకాంత్, సీహెచ్ రాజు, అభినయ్‌లతో పాటు వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి అందజేత

**చెన్నారావుపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



చెన్నారావుపేట జడ్పిటిసి సభ్యులు బానోతు పత్తినాయక్ విద్యార్థులకు ప్రోత్సహ బహుమతి అందించారు. మండలంలోని సూరిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి బానోతు సీత, 8వ తరగతి విద్యార్థులు దొమ్మాటి అనిత, 7వ తరగతి విద్యార్థిని మూడు జానకిలు ఇటీవలే జరిగిన జిల్లా స్థాయి కోకో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ ముగ్గురు విద్యార్థులు ఈ నెల 9, 10, 11వ తేదిల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ కోకో పోటీల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు జడ్పిటిసి బానోతు పత్తినాయక్‌తో పాటు సూరిపల్లి గ్రామానికి చెందిన బండ నవీన్‌రెడ్డిలు రూపాయలు వెయ్యి చొప్పున వారికి ప్రోత్సాహక బహుమతి అందించి అభినందించారు. ఇలానే రాష్ట్ర స్థాయిలో సైతం సత్తా చాటాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాల హెచ్ఎం నెక్కొండ, చెన్నారావుపేట మండలాల నోడల్ అధికారి సృజన్‌తేజా ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, రవీందర్, శ్రీనివాస్, జోగయ్య, బాబు తదితరులు అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన రేవూరి

**నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



నర్సంపేట మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి గురువారం మండలం కేంద్రంలో గల ద్వారకపేటలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. బిజెపి వమిళా రాష్ట్ర నాయకులు ప్రతీ నియోజకవర్గంలో ఒక అంగన్వాడీ కేంద్రాన్ని దత్తత తీసుకొని పిల్లలను అన్ని విధాలుగా ఆదుకోవాలని సూచించడం జరిగింది. నర్సంపేట మహిళా నాయకుల ఆధ్వర్యంలో ద్వారాకపేటలోని అంగన్వాడీ కేంద్రాన్ని చింత్రం విజయరాణి దగ్గరుండి పిల్లలకు బుక్స్, రూమ్‌కు పెయింటింగ్ వేయించటం జరుగుతుంది. రేవూరి అంగన్‌వాడి కేంద్దాన్ని సందర్శించి తనవంతుగా కుర్చీలు, టేబుల్, బుక్స్, సమాకూర్చుతనని ఇంకా ఏంకావాలన్నా అందిస్తానని మాటివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు బాల్నె జనగ్, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ జాటోతు సంతోష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, పట్టణ బిజెవూఎం అద్యక్షులు గూడూరు సందీప్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, బూత్ అధ్యక్షులు విజయసింగ్, బూత్ అధ్యక్షులు దూలం లింగమూర్తి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఫెల్లోషిప్ నేషనల్ అవార్డుకి ఎంపికైన ఈదునూరి

**నెక్కొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ సమాజ సేవకుడు అంబేద్కర్ ఫెల్లోషిప్ నేషనల్ అవార్డుకి ఎంపికైన సందర్భంగా ఈదునూరి రమేష్‌ను నెక్కొండ పీఏసిఎస్ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం మారం రాము మాట్లాడుతూ రమేష్ గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా సమాజ సేవలో నిమగ్నమై ఎన్నో రకాల రంగాలలో ఎనలేని సేవలు చేస్తూ నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. జన్మనించడం అంటే బ్రతకడం కాదు పది మందనీ బ్రతికించడం అనే విషయంలో రమేష్ తన మన్సత్వాన్ని నిరూపించుకున్నాడు. సమాజానికి రమేష్ లాంటి యువ సమాజ సేవకులు చాలా అవసరం, ప్రతి ఒక్కరు జీవితంలో కొంత భాగం ప్రజా శ్రేయస్సు కోసం సమాజ మేలు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ పొడిశెట్టి సత్యం, గరికపాటి కృష్ణారావు, రావుల, భాస్కర్‌రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, దొనికెల సారంగపాణి, వార్డు మెంబర్ తోట సాంబయ్య, కొమ్మారెడ్డి శేకర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్, మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అమీర్, టౌన్ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు, మహమ్మద్ రఫి, మహమ్మద్ వలి, కంటెం అమరేందర్, వడ్డురి కుమారస్వామి, గంద్రకోటి నరేందర్, మార్క వెంకటేష్, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో బిజెపి శ్రేణుల సంబరాలు

**నెక్కొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో గుజారాత్‌లో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడం సందర్భంగా మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో బాణాసంచా కల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, అంబాల రామ్‌గోపాల్, సుంకరబోయిన ఐలయ్య, చల్లా నాగిరడెడ్డి, కొమురయ్య, సారయ్య, మల్లికార్జున్‌రెడ్డి, మండల అధ్యక్షులు మాచర్ల రాజేందర్, రాపాక సందీప్, దయ్యాల వెంకన్న, మూసిన మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జెఏసి డివిజన్ ఇంచార్జిగా యాదగిరి

**చెన్నారావుపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ మాదిగ జెఏసి నర్సంపేట డివిజన్ ఇంచార్జిగా చెన్నారావుపేట గ్రామ నెంబర్ వన్ కాలనికి చెందిన నర్మెట్ట యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అద్యక్షుడు బొల్లికొండ వీరేందర్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల సునిల్‌ల చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు. తన సేవలను గుర్తించిన నియమక పత్రం అందించడం పట్ల యాదగిరి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు



పిడమర్తి రవి ఆధ్వర్యంలో జెఏసిని భలోపేతం చేస్తామన్నారు. గ్రామ స్థాయిలో మాదిగ యువతీ యువకులను, విద్యార్థులను ఏకం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే అందరి సహకారంతో జెఏసిని భలోపేతం చేస్తామన్నారు.

## వెంకటాపూర్‌లో బిజెపి సంబరాలు

### గుజరాత్‌లో బిజెపి ఘన విజయం

### మండల అధ్యక్షులు భూక్య జవహర్‌లాల్

వెంకటాపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ గుజరాత్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో వెంకటాపూర్‌లో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి



గుజరాత్ లో ఏడుసార్లు గతంలో కంటే అత్యధిక మెజార్టీతో గెలిపొందిందని తెలిపారు. గుజరాత్ సిఎంగా ప్రధానమంత్రి మోడీ నిరంతరం 8 సంవత్సరాల పాటు దేశం కోసం ధర్మం కోసం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న వ్యక్తి నరేంద్రమోడీ అన్నారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా కాషాయం జెండా ఎగురవేయడం లక్ష్యంగా మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో గెలుపొంది గద్దెనెక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, రామిడి కరుణాకర్ రెడ్డి, కన్నబోయిన వీరెందర్, నాయకులు రాజ్ కుమార్, బెల్లంకొండ వినోద్, రమేష్, సునీల్, సతీష్, మహేశ్, గిరి, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం విగ్రహావిష్కరణ భూమి పూజ

కన్నాయిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త : కన్నాయిగూడెం మండలంలో కొమురం భీం విగ్రహావిష్కరణ భూమి పూజ ఆవిష్కరణ అధ్యక్షులు ఆలం రాంబాబు ఆధ్వర్యంలో గురువారం



జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పొడెం రత్నం, టిడబ్ల్యుటియు యూనియన్ సభ్యులు పొదెం క్రిష్ణ ప్రసాద్, కోరగట్ల రవీందర్, తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంపీపీ, స్థానిక సర్పంచ్, ఎంపటీసీలు, ఆదివాసీ కుల పెద్దలు, ఆదివాసీ విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొడెం రాంబాబు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో తన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన నాయకుడని అన్నారు. ఆదివాసీల హక్కుల ప్రతి ఒక్కరు ఉద్యమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలం కుమార్, పొడెం శోభన్, బొగ్గం బాబు, గావిడి నాగబాబు, దబ్బగట్ల శ్రీకాంత్, పేర్ల కేశవారావు, పీర్ల శ్రీనివాసులు, ఆలం సంతోష్, కోరం సమ్మయ్య, పులిశే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్ష లేని సమాజం కోసం కృషి చేయాలి

**ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎసీ ్ప సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశం మేరకు షీ టీం ఇంచార్జీ సిఐ గద్దె రవీందర్ ఆధ్వర్యంలో గురువారం ఎస్సై మౌనిక విద్యార్థినీలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. లింగ వివక్ష లేని సమాజం నిర్మాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం మహిళా కానిస్టేబుల్ మంద సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



## ఘనంగా దత్తజయంతి వేడుకలు

ఏటూరునాగారం, డిసెంబర్ 08, ప్రభాతవార్త: స్థానికసాయిబాబా ఆలయంలో గురువారం దత్త జయంతి వేడుకలు



ఘనంగా నిర్వహించారు. భక్త జన సమూహం నడుమ స్వామివారికి అర్చకులు సుదర్శన స్వామిప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు, పంచా మృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవాకార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో బాబా ఆలయ కమిటీ సభ్యులు,భక్త జనం పాల్గొన్నారు.

## పీడీఎఫ్ బియ్యం పట్టుకున్న టాస్క్‌ఫోర్స్

జనగామ, డిసెంబరు8 ప్రభాతవార్త : ప్రభుత్వ సరఫరా ప్రజాపంపిణీ బియ్యం అక్రమంగా నిల్వచేసిన డంప్‌పై వరంగల్‌పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించిన సంఘటన గురువారం జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. ఈఘటనపై



వివరాలు ఇలా ఉన్నాయి. తెల్లరేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసి పక్కదారి పట్టిస్తున్న సంఘటనపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ బృందం సమాచారం తెలుసుకుని గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులోగల ఆర్.నాగులుకు చెందిన గోదాంపై తనిఖీలు నిర్వహించగా గోదాంలో అక్రమంగా నిల్వ ఉంచిన 25క్వింటాళ్ల దొడ్డుబియ్యంతోపాటు 8క్వింటాళ్ల నూకలను సీజ్‌చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడిన బియ్యం విలువ 92,800ఉంటుందని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. తనిఖీలలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌కువర్, లవన్‌కుమార్, జనగామ ఎస్ఐ రఘుపతి తదితరులు ఉన్నారు.

## మోటారుబైక్‌ల దొంగ అరెస్టు

జనగామ టౌన్, డిసెంబరు8 ప్రభాతవార్త : మోటారుసైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్లు జనగామ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలం కూటిగల్ గ్రామానికిచెందిన కొమ్మరాజుల రమేష్ అనే అతను జల్సాలకు అలవాటుపడి పనిచేసిన డబ్బులను తాగుడుకు బానిసై డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మోటారుసైకిళ్ల దొంగతనాలు చేయడం కోసం గతనెల 27న జనగామ వచ్చి జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలో మోటారుసైకిల్‌ను దొంగిలించినట్లు తెలిపారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు కాగా, గురువారం వెస్‌జోన్ డీసీపీ సీతా రాం సూచనల మేరకు ఏసీపీ దేవేందర్‌రెడ్డి పర్యవేక్షణలో జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఉత్తర్వుల ప్రకారం జనగామ ఎస్ఐ సిహెచ్.రఘుపతి నెహ్రూపార్కు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు మోటారుసైకిల్‌పై వస్తు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు అతని నుంచి టీఎస్03 ఇబి 4825 నంబరుగల హీరోగ్లామర్ మోటార్‌సైకిల్‌ను స్వాదీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన జనగామ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రఘుపతి, కానిస్టేబుళ్లు కె.మహేష్, టి.రామన్న, బి.కర్ణాకర్, వి.కిరణ్‌కుమార్‌లను డీసీపీ సీతారాం అభినందించారు.







## బీసీవిద్యార్థి యువజనుల పోరుయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

జనగామ టౌన్, డిసెంబరు8 ప్రభాతవార్త : బీసీ జనాభా ప్రకారం విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలుచేయాలని బీసీ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనగామ జిల్లాకేంద్రంలోని



అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ సంఘం జనగామ జిల్లా కన్వీనర్ వేముల సాగర్ ఆధ్వర్యంలో గురువారం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీసీ జనాభా ప్రకారం విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఈనెల 2నుంచి జనవరి 8వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పోరుయాత్ర జనగామ జిల్లాకు 14న వస్తుందని, ఈ యాత్రకు స్వాగతం పలుకాలని దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కనకాల శ్యాంకుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పానుగంటి విజయ్, కాసగాని అశోక్‌గౌడ్, తీగల సిద్దుగౌడ్, బొల్లంపల్లి నాగేందర్, సాగర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు ఉచిత కరాటే శిక్షణ

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు8 ప్రభాతవార్త : ఈనెల15న డివిజన్‌కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘన్‌పూర్ స్పోర్ట్స్ అండ్ కల్చర్ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత



శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు అంబటి కిషన్‌రాజు గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలపై నిత్యం ఏదో ఒకచోట అత్యాచారం అరాచకాలు జరుగుతున్నాయని అన్నారు. బాలికల, మహిళా వివక్షను దృష్టిలో ఉంచుకుని తమ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని నిర్వహి ంచడం జరుగుతుందన్నారు. కరాటే ఉచిత శిక్షణ ద్వారా బాలికలలో ఆత్మస్థై ర్యానికి, ఆత్మరక్షణకు, ఉన్నత విద్య, ఉద్యోగం సమాజంలో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో కుంగ్‌ఫూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పెసరు సారయ్య, సభ్యులు యంజాల ప్రభాకర్, అక్కినపల్లి అంజయ్య, గన్ను కర్తిక్, గట్టు రమేష్, మాస్టర్లు రజాక్, చింతల్, గట్టు మనహర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వాలీబాల్ క్రీడాకారుడు మృతి

రఘునాథపల్లి, డిసెంబరు8 ప్రభాతవార్త : మండలకేంద్రానికి చెందిన సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు మండల ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు మినిమల యాదవరెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందాడు. రోజువారి కార్యక్రమంలో బాగంగా వ్యవసాయ పనుల నిమిత్తం తోటి కూలీలతో మాట్లాడుతుండగా ఒక్కసారి అస్వస్థతకు గురికాగా వెంటనే జనగామ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. తోటి క్రీడాకారుడు మృతిచెందడంతో అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు ట్రాక్టర్ యూనియన్‌సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ములుగులో రెండో రోజు వైజ్ఞానిక ప్రదర్శన

### విద్యార్థులను ఆకట్టుకుంటున్న ఎగ్జిబిట్స్

### విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందుతాయి

### ములుగు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్



**ములుగు, ప్రభాతవార్త :**
జిలా ్ల విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ పర్యవేక్షణలో ములుగు బండారుపల్లి మాడల్ స్కూల్లో గురువారం ఎగ్జిబిట్స్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి. మొదటి రోజు రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రాజెక్టులను విద్యార్థులను ప్రదర్శనను తిలకించేందుకు విచ్చేస్తున్న జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులకు తమ ఎగ్జిబిట్ యొక్క భావనను, శాస్త్రీయ దృక్పథాన్ని అద్భుతంగా వివరించడం జరిగింది. ఇన్స్పైర్ పథకంతో పాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న 260 ఎగ్జిబిట్స్ రెండవ రోజు ప్రదర్శింపబడ్డాయి. ఈ ప్రదర్శనను తిలకించేందుకు ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు విచ్చేసి అద్భుతమైన ఎగ్జిబిట్లను చూసి ఆనందించారు. ప్రదర్శనలను ఎంపిక చేయడానికి ఇతర జిల్లాల నుండి విచ్చేసిన న్యాయమూర్తులు ప్రదర్శనలను పరిశీలించి విజేతలన ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులను పెంపొందించడానికి నూతన ఆవిష్కరణలను రేకెత్తించడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని తెలిపారు. ఎగ్జిబిషన్ జడ్జిమెంట్ కోసం 12 మంది న్యాయనిర్ణేతలతో జడ్జిమెంట్ జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, కో ఆర్డినేటర్ – 3 రమాదేవి, ఎంఈఓలు అనంతుల సురేందర్, సామల శ్రీనివాసులు, గొంది దివాకర్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు పోశాల వీరమల్లు, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత కందాల రామయ్య పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పల్లివేట కార్యక్రమం

### పల్లివేల, మహాఅన్నదాతగా డాక్టర్ రాణాప్రతాప్‌రెడ్డి

### వేడుకలలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

**నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో 22వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా అయ్యప్పస్వామికి పల్లివేట కార్యక్రమం శ్రీధర్మశాస్త్రా అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్ట్ కమిటీ చైర్మన్ శింగిరికొండ రజిని మాధవశంకర్ గుప్తా అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు. శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి పల్లివేట వైభవానికి, అలాగే మహా అన్నదాన దాతగా భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ యువజన నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి దాతగా ఉన్నారు. గురువారం ఉదయం దేవాలయంలో గణపతి హోమంతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలను వేదపండితులు, తాంత్రిక వేత్త శ్రీమాన్ బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. దాత గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులతో దేవాలయ సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పల్లివేట కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాత డాక్టర్ రాణా ప్రతాప్‌రెడ్డి స్వామివారి విగ్రహాన్ని తలపైన ఎత్తుకొని పల్లివేట ఊరేగింపు ప్రారంభించారు. నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారులపై ఊరేగింపుగా అయ్యప్ప మాలాదారుల నృత్యాలు, మహిళల కోలాటాలు, డప్పు చప్పుల్లతో మున్సిపాలిటి చైర్మన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఆవరణంలో ఏర్పాటు చేసిన పుంగావనం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డాక్టర్ రాణా ప్రతాప్‌రెడ్డి అయ్యప్పస్వామికి సర్వ సైన్యాధ్యక్షుడుగా వ్యవహరించి స్వామివారిని వేటకు తీసుకెళ్లారు. వేదపండితులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ గురుస్వామి చేసిన నాట్యం అయ్యప్ప మాలాదారులను, ప్రజలను ఎంతగానో ఆకర్షించింది. పల్లివేట కార్యక్రమం భక్తిశ్రద్దలతో అయ్యప్ప నామస్మరణతో నర్సంపేట పట్టణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి దాత రాణా ప్రతాప్‌రెడ్డి ఏర్పాటు చేసిన భారీ ఓంకార నామ జెండాలతో నర్సంపేట పట్టణాన్ని ఆకుట్టుకున్నది. పల్లివేట అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పూజారులు స్వామివారిని మహా అన్నదాతన కార్యక్రమాన్ని డాక్టర్ రాణా ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీమాన్ బ్రహ్మశ్రీ వెంకటేష్‌శర్మ, గురుస్వామి మాట్లాడుతూ పల్లివేట, పంబా ఆరాట్టు మహోత్సవం ఉభయ తెలుగు రాష్ట్రాలలోని 200 అయ్యప్ప దేవాలయాలలో లేని విధంగా శబరిమలైని తలపించే విధంగా నర్సంపేటలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పల్లివేట కార్యక్రమానికి గరపడపక్షి రూపంలో అయ్యప్పస్వామి హాజరై తిలకించారని తను అభిప్రాయం వ్యక్తం చేశారు. డాక్టర్ రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప మాలాదరణ వలన క్రమశిక్షణ పెరుగు తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నట్లు, పంటలు అధికంగా పండాలని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన ఆలయ కమిటీ ట్రస్టుకు రాణా ప్రతాప్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాణికి ముఖ్య అతిథులుగా బాజాపా జాతీయ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు గోగుల రాణిరుద్రమరెడ్డి, ఏనుగుల రాకేష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా పార్టీ అద్యక్షురాలు రావుపద్మ, హాజరుకాగా గోగుల ప్రతాప్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, గుప్తా, బాల్నె సర్వేషం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, అనంతుల రామనారాయణ, పాలకుర్తి శ్రీనివాస్, నాలం విజయ్‌కుమార్; సైప సురేష్, వంగేటి గోవర్ధన్, చింతల నిరంజన్, దొడ్డ రవీందర్, చింతల కమలాకర్‌రెడ్డి, బీరం రవీందర్‌రెడ్డి, బండారుపల్లి చాంచారావు, బీరం నాగిరెడ్డి, దొడ్డ వేణు, పుల్లూరు కపిల్‌స్వామిగౌడ్, ఆలయ గుమస్తా దేశీ రాము, ఆలయ పూజారులు దేవేశ్ మిశ్రా, సామూ, గురుస్వాములు మిడిదొడ్డి బాబురావు, అనిల్, సంజీవరావు, రాయసాబ్‌లతో పాటు ప్రజాప్రతినిధులు, సుమారు 5వేల మంది భక్తులు పాల్గొన్నారు.



**నేడు పంబారట్టు....**

ప్రతి యేడు శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో పంబారట్టు కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ తెలిపారు. గత 17 సంవత్సరాలుగా పంబారట్టు కార్యక్రమ దాతగా ఉంటున్న స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి 18వ సారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయమే దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారిని రథంలో ఎక్కించి నర్సంపేట పట్టణ ప్రధాన రహదారిగుండా ఊరేగింపుతో బయల్దేరి మాదన్నపేట చెరువులో జల క్రీడ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాదన్నపేట చెరువుకట్టపై పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

# అధికారుల గైర్హాజర్‌పై మండల సభ ఆగ్రహం



**గంగారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
ప్రజా సమస్యలపై మూడు మాసాలకు ఒకసారి జరిగే మండల సభలకు అధికారులు గైర్హాజర్ అవడం పట్ల గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసారు. గంగారం గ్రామపంచాయతి కార్యాలయంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు అధ్యక్షతన మండల సభ జరిగింది. మొత్తం 29 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి హాజరు కావాలి స ఉండగా అ ందులో సగం మంది కూడా రాకపోవడం పట్ల ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మండలంలో అభివృద్ధి పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కోమట్లగూడెం, గంగారం ప్రభుత్వ ఆసుప త్రులలో సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగించాలన్నారు. మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు. మండల సభలకు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసి ఈసం రమ, వైస్‌ఎంపిపి ముడిగ వీరభ ద్ర, ఎంపిడిఓ పులి వెంకటేశ్వర్లు, ఎమ్మీఓ శ్రీదేవి, వైద్యాధికారి ముక్రం, ఎఫ్ఎస్ఓ గౌస్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# అసాంక్రమిక వ్యాదుల నియంత్రణపై శిక్షణ



**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**
అసాంక్రమిక వ్యాదుల నియంత్రణపై శిక్షణా కార్యక్రమాన్ని ఇండియన్ మెడికలన అసోసియేషన్ ప్రాజెక్టు ఆఫీసర్, డిస్ట్రిక్ ట్రేయినింగ్‌టీమ్, జిల్లా వైద్య అండ్ ఆరోగ్యశాఖ హన్మకొండ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ – ఆరోగ్యము, వెల్నేస్ సెంట్స్ భాగంగా నోటి, కంటి, చెవి, ముక్కు, గొంతు, సంరక్షణ సాధారణ అత్యవసర పరిస్థితులు అంశాలపై శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవంనకు డా. మధన్‌మోహన్‌రావు, అడీషనల్ డీఎం హెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. జిల్లాలలో గల ఆశాలు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవల్లో, వెల్నేస్ సెంటర్లలో ఎన్‌సీడీ ప్యాకేజీ సేవలైన నోటి, కంటి, చెవి, ముక్కు గొంతు సంరక్షణ సాధారణ అత్యవసర పరిస్థితుల సేవలను ఆశాలు పూర్తిస్థాయిలో అందచేయాలని, ఈ మూడు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నేర్చుకున్న అంశాలను అందరు తమ విధుల్లో అమలు పరుస్తూ నాణ్యమైన సేవలను అందచేయాలని, లెప్రసీ కేసు డిటెక్షన్ కార్యక్రమంను కూడా విజయవంతం చేయాలని సూచించారు. ముందుగా డాక్టర్ కే.లలితాదేవి, ప్రాజెక్టు ఆఫీసర్ జిల్లా శిక్షణా కేంద్రం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి అసాంక్రమిక వ్యాధుల ప్యాకేజీల గురించి అందులో అందజేయబడు సేవల గురించి వివరించారు. డాక్టర్ ఉమాశ్రీ ప్రాజెక్టు అధికారి ఎన్సిడి, డాక్టర్ వాణిశ్రీ, డిస్ట్రిక్ సర్వేలైన్స్ అధికారి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డా.మదన్‌మోహన్‌రావు, అడీషనల్ డీఎం అండ్‌హెచ్‌వో డా.కే.లలితాదేవి, ప్రాజెక్టు ఆఫీసార్ డీటీటీ డా. ఉమా, ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్‌సీడీ డా.వాణిశ్రీ, డిస్ట్రిక్ సర్వలిన్స్ ఆఫీసర్ సుశీల, డీపీహెచ్‌ఎన్‌వో ఎల్ చంద్రశేఖర్, హెచ్‌ఈఈవో భగవాన్‌రెడ్డి, ఎస్సిడి కోఆర్డినేటర్ శిక్షఖులు దయామణి, పీహెచ్‌ఎన్ ఎలిజాబెత్, పిహెచ్‌ఎన్ మహిళా పర్యవేక్షకులు నీరజ, కమలాగ్రేస్, సుందరి తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్ధికి మోడల్‌గా వరంగల్ జిల్లా

- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో సంక్షేమాభివృద్ధి ఫలాలు
- ప్రజల సంక్షేమం, పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం
- కార్మిక పరపతి సంఘం కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 34వ డివిజన్ శివానగర్‌లోని కార్మిక పరపతి సంఘం (కేపీఎస్) కన్వెన్షన్ హాల్‌ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయి నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివానగర్ ప్రాంతంతో నాకు గొప్ప అనుబంధం ఉందని ఈ ప్రాంతం నాకు రాజకీయ జన్మనిచ్చిన ప్రాంతం అన్నారు. అత్యధిక నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని, గతంలో ఏనాడు లేని విధంగా అబివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమాభివృద్ధి ఫలాలు పారదర్శకంగా ప్రజలకు అందుతున్నాయన్నారు. శివానగర్‌లో వరదనీటి తరళింపు కోసం స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ నిర్మించడం జరిగిందని, అద్భుతమైన సీసీ రోడ్లు సీసీ కాలువలు నిర్మించాం, ఫలితాలు మీ కళ్లముందున్నా యన్నారు. పేదరికం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన నాకు మీ ఆశీర్వాదం అందించి మీకు సేవ చేయడమే నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నియోజకవర్గంలో శివానగర్‌ను మోడల్‌గా అభివృద్ధి చేస్తున్నామని నేను పుట్టి పెరిగిన పెరుకవాడ, నాకు రాజకీయం జీవితం ఇచ్చిన శివానగర్‌తో పాటు, నన్ను ఆశీర్వదించిన తూర్పు నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నానన్నారు. వందేళ్లలో జరగని అభివృద్ధి చేసి చూపిస్తున్నాం, అద్భుతమైన రోడ్లు, నూతన బస్టాండ్ నిర్మాణం, నూతన కలెక్టరేట్ నిర్మించుకోబోతున్నాం, కొత్తగా మెడికల్ కాలేజ్ రాబోతుందని, టూరిజం డెవలప్‌మెంట్ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని తద్వారా పేదరిక నిర్మూలనే ఎజెండాగా పనిచేస్తు న్నాననొ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధి ల్లాలని నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తున్నాం. కార్మిక పరపతి సంఘం కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి రూ. 30లక్షల నిధులు మం జూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని కులాలకు పరపతి సంఘ భవనాల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి చేపడుతున్నామని నియోజకవర్గ యువత ఉపాధి కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి చేస్తూ తద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయన్నాయని పనిచేస్తు న్నామన్నారు. ఈ కార్పోరేటర్ స్థానిక దిడ్డి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు పగడాల సతీష్, మహిళా అధ్యక్షురాలు గోగుల ఇందిర, టీఆర్ఎస్ ముఖ్య నాయకులు, టీఆర్ ఎస్వీ నాయకులు, కార్మిక పరపతి సంగం గౌరవ అధ్యక్షులు గట్ల రాంరెడ్డి, అధ్యక్షులు నూనె శంకర్, ఉపాధ్యక్షులు దామెరగిద్ద ప్రభాకర్, కోతి నారాయణ, ప్రధాన కార్యదర్శి సాయిని కృష్ణ, సహాయ కార్యదర్శి కొయ్యడ శ్రీధర్, కోశాధికారి లిక్కి రమేష్, ఆర్గనైజర్స్ శీలం అశోక్ రెడ్డి, రమేష్, పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## గీత కార్మికుడికి ఆర్థిక సహాయం



ఐనవోలు,ప్రభాతవార్త

మండలంలోని నందనం గ్రామంలో ఇటీవల మేరుగు సుధాకర్‌గౌడ్ తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలపాలైయ్యారు.కాగా ఆయన ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బీ సీ సంక్షేమశాఖ గీత పారిశ్రామిక సంస్థ నిధుల నుండి రూ.15వేల చెక్కును హన్మకొండ జిల్లా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కందాల శంకరయ్య బాధితుడికి గురువారం అందించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్,సర్వాయి పాపన్నగౌడ్ సంక్షేమ సంఘం స్టేట్ సోషల్‌మీడియా కన్వీనర్ శ్రీపతిగోపిగౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రమేష్‌గౌడ్,టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,గీత పారిశ్రామిక సంఘ అధ్యక్షులు బుర్ర సురేందర్‌గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అజర ఆస్పత్రిలో ఉచిత వైద్య సేవలు



పోచమ్మమైదాన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ నగరం ములుగు రోడ్‌లోని అజర ఆస్పత్రి గత 3 సంవత్సరాలుగా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలందిస్తూ రెండు వార్షికోత్సవాలు విజయవంతంగా పూర్తి చేసకుని 3వ వార్షికోత్సవంలోకి అడుగిడిన శుభసందర్భంగా రోగులకు ఉచిత వైద్య సేవలు అందించాలనే సుదుద్దేశంతో అజర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారి శివ సుబ్రమణ్యం, సీఈఓ తౌటి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 నుంచి 14 వరకు పలు విభాగాలలో ఉచిత పరీక్షలతో పాటు ఓపీ ఉచిత కన్సల్టేషన్ సేవలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఉచిత రక్త, మూత్ర, గుండె పరీక్షలతోపాటు ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు కూడా చేయనున్నట్లు వారు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు సమీప జిల్లాల ప్రజలు అజర హాస్పటల్స్ వారు అందిస్తున్న ఈ వైద్యసేవలను వినియోగించుకోవాలని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 0870-2959555, 0870-2950555, 9391009701 లలో సంప్రదించాలని వారు కోరారు.

## బల్దియాలో భారీగా ఉద్యోగుల బదిలీలు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ శాఖలో విధులు నిర్వహిస్తున్నటువంటి 22 మంది ఉద్యోగులను గురువారం నగర కమీషనర్ పి.ప్రావీణ్య బదిలీ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే గత కొంతకాలంగా బల్దియా ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్న కొంత మంది ఆర్‌ఐలతో పాటు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్నటువంటి మరికొంతమంది ఉద్యోగులు విధులను సరిగా నిర్వహించకపోవడం పట్ల అనేక విమర్శలు వచ్చిన నేపథ్యంలో అంతేకాకుండా ప్రజల నుంచి కొంతమంది ఉద్యోగులపై ఆరోపణలు రావడంతో ఈ బదిలీలపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## డీఈవోను కలిసిన ఎస్ఎంసి ఫోరం స్టేట్ కో కన్వీనర్ రాజు



ఐనవోలు,ప్రభాతవార్త

హన్మకొండ జిల్లా నూతన డీఈవోను ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాల ఎస్ఎంసి చైర మ్‌న్,ఎస్ఎంసి ఫోరం స్టేట్ కో కన్వీనర్ పొన్నాల రాజు,వర్ధన్నపేట నియోజకవర్గ మన ఊరు మన బడి కన్వీనర్ దోమ కుమార్‌లు గురువారం కలిశారు.హన్మకొండ జిల్లా విద్యాధి కారిగా అబ్దుల్ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి పూల

## వ్యాపార పరంగా నడికూడ మండలం అభివృద్ధి చెందుతుంది

-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చందు

నడికూడ,ప్రభాతవార్త: వ్యాపారపరంగా నడికూడ మండలం అభివృద్ధి చెందుతుందని నడికూడ మండల బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి అన్నారు.నడికూడ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన మణికంఠ సెలూన్ షాపును ముఖ్య అతిదిగా హాజరయి షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన నడికూడ మండల కేంద్రంలో వ్యాపారపరంగా అబివృద్ధి చెందేలా కావల్సిన సదుపాయలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నబోయిన రాజు,తూముల శ్రీనివాస్,ఒల్లాజి చందు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం కావాలి

### వరంగల్ క్రైమ్ ఎసిపి డేవిడ్ రాజు

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర08:

లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వరంగల్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. డేవిడ్ రాజు అన్నారు. గురువారం మనవ అక్రమ రవాణా విభాగం షీటీమ్ పోలీస్ అధ్వర్యంలో జాతీయ లింగ వివక్షత ప్రచార ఉద్యమంలో భాగంగా హన్మకొండ లోని అదాలంత్ సెంటర్లో కాకతీయ మహిళా కళాశాల విద్యార్దుల చేత ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎసిపి డేవిండ్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలపైన మహిళలపైన నేరాలు అధికంగా జరుగు తున్నాయని దీని వలన వీరు బాధితులుగా మిగులు తున్నారని అన్నారు. దీనికి కారణం బాలికలపై మహిళల పట్ల వివక్షత కొనసాగు తున్నందున వారి పైన దాడులు మానసికంగా శారీరకంగా ఆర్దికంగా దాడులు చేస్తూ వారి అభివృద్దికి ఆటంకాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. సమాజంలో బాలికల మహిళల పట్ల గౌరవం పెరిగినప్పుడు మాత్రమే వారి పట్ల వివక్షత ఉండదని వివిక్షత లేని సమాజంలో హింసకు తావు లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రత పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా ఈ ప్రచార ఉద్యమంలో ప్రతి రోజు సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలికలు మహిళల చట్టాల పట్ల అందరి బాధ్యతను గ్నుర్తు చేస్తూ పోలీసుల ఇతర విభాగాలు కలిసి కట్టుగా కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ ఇన్స్పెక్టర్ వై సంజీవరావు సుబేదార్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ షీటీమ్ ఎస్ఐ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త



వరంగల్ బీజేపి అధికార ప్రతినిధి తాబేటి వెంకట్ గౌడ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణిoచడం జరిగింది. గురువారం దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ కార్యక్రమంలో బీజేపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే వర్షాకాలమూ.. ఈ తిప్పలు తప్పేలా లేవు..!

- కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎపుడో ?
- పట్టించుకోని నాయకులు,అధికారులు.



నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎపుడు కలుగుతుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.వచ్చే వర్షాకాలం వరకైనా తిప్పలు తప్పేటట్లు లేవని ప్రజలు వాపోతున్నారు.ఎనో న్న ఎండ్ల క్రితం నిర్మించిన కల్వర్టు శిదిలమై గుంతలు ఏర్పడి ఉన్నది.అంతే కాకుండా ప్రతీ వర్షాకాలం కల్వర్టుపై నుండి వాగు పోవడం వలన రాకపోకలు స్థంబించిపోతాయి.పై నుండి కొట్టుకొచ్చిన చెత్తా చెదారం ఇక్కడే ఆగుతుంది దీంతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు నాయకులు పట్టించుకోని బ్రిడ్జి నిర్మాణ చర్యలు చేపట్టకపోతే వచ్చే వర్షాకాలం కూడా ఈ తిప్పలు తప ్వవని ప్రజలు బావిస్తున్నారు.ఈ దారి గుండా నిరం తరం ప్రజా రవాణా కొనసాగుతుంది.నడికూడ పరకాల మండలాల పరిదిలోని గ్రామాల ప్రజలు హన్మకొండ జిల్లాకు వెళ్లడానికి వయా అంబాల మీదుగా వెళ్తుంటారు.అటు నుండి కూడా ఇటు వస్తుంటారు.ఈ దారిలో ఉన్న కంఠాత్మకూర్ కల్వ ర్టు వలన ప్రతి వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం కలుగు తుంది.కొద్ది పాటి చిన్న వర్షానికి కూడా కల్వర్టు మునిగి ప్రజారవాణా స్థంబించి పోతుం ది.దీంతో సమీప గ్రామాల ప్రజలు వాహనదారులు చుట్టు తిరిగి వెళ్ళాల్సిన పరిస్తితి వస్తుంది.అత్యవసర వాహ నాలకు ఇబ్బందికరంగా మారుతుంది.దీనిపై ప్రజల నుండి అనేక విమర్శలు కూడా వెల్లువెత్తు తున్నాయి.ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కల్వర్టును పట్టించుకునే నాదుడే కరువయ్యారని ప్రజలు నుండి ఆరోపణలు వినబడుతున్నాయి.ఈ బ్రిడ్జి వద్ద ప్రతిపక్షాలు కూడా దర్నాలు చేసిన సందర్బాలు న్నాయి.ఇప్పటికైనా నాయకులు,సంబందిత అధికారులు పట్టించుకోని బ్రిడ్జి నిర్మాణంకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




# సీజేఐటీలో మధురజ్ఞాపకాల చిత్రీకరణ..!

## -సిల్వర్‌జూబ్లీ వేడుకలలో పూర్వవిద్యార్థిని సహకారంతో

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
విద్యార్థులు పలు రంగాలలో స్థిరపడుతూ కళాశాలను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతున్నారని క్రీస్తుజ్యోతి కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఆగస్టీన్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో గడిచిన రెండు దినాలలో ఆ కళాశాల మొదటి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని బిందు సహకారంతో కళాశాల యొక్క వైభవం, మధుర జ్ఞాపకాలను గురించి గురువారం చిత్రీకరణ నిర్వహించారు. కళాశాలను చిత్రీకరించడంలో విద్యార్థినికి "ఢీ" డ్యాన్స్ ఐకాన్ ఫేమ్ యశ్వంత్ మాస్టర్, డ్యాన్సర్ మాన్సి సహకరించారు. ఈసందర్భంగా కళాశాల, క్రీడా ప్రాంగాణం మొదలు లైబ్రరీ, ల్యాబ్‌లు, తరగతి గదులను కెమెరాలో బంధించారు. అనంతరం కళాశాల విద్యార్థిని బిందు మాట్లాడుతూ తాను ఈ కళాశాలలో మెకానికల్ విభాగానికి చెందిన మొదటి బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థినని, తన బ్యాచ్‌మెంట్స్‌కు ఈ వీడియోను బహుమతిగా అందించాలని ఆశించినట్లు తెలిపారు. తాను ఈ కళాశాల మొదటి పూర్వ విద్యార్థి కావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే తాను ఈ కళాశాలతో పెనవేసుకున్న జ్ఞాపకాలను మరువలేనని, మధురమైనవని తెలియచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ ఫాదర్ ఆగస్టీన్‌రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు పలు రంగాలలో స్థిరపడుతూ కళాశాలను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. రెండు మల్టీనేషనల్ కంపెనీలకు అధినేతగా రాణిస్తున్న బిందును ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత విద్యార్థులకు బిందు ఆదర్శంగా నిలిచినందుకు సంతోష్యాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఫ్యాకల్టీ రామారావు, డాక్టర్ యాకూబ్, ప్రణయ్, సంతోష్‌కుమారి, స్వప్న, కరుణాకర్, సరిత నిర్వహణలో సహాయపడగా శ్రీనాథ్, ఉదయ్‌సాయి, శివ, విద్యార్థులు డ్యాన్స్ మాస్టర్‌లకు తోడ్పాటును అందించారు.



## బీజేపీ విజయోత్సవ సంబురాలు

పాలకుర్తి, డిసెంబరు8 ప్రభాతవార్త :
గుజరాత్‌లో బీజేపీ పార్టీ విజయం సాధించడంతో గురువారం



మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ గుజరాత్‌లో ఏడవసారి బీజేపీ పార్టీకి అధికారం కట్టబెట్టడం చూస్తుంటే భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉండే రాష్ట్రాలలో అభివృద్ధి చేయడంను ప్రజలు నమ్ముతున్నారని అదే నమ్మకంతో తెలంగాణలో కూడా వచ్చే ఎన్నికలలో అధికారం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు రవికుమార్, నిరంజన్, రామారావు, వెంకన్న, మహేందర్, మహేష్, దుంపల సంపత్, పెనుగొండ సోమేష్, అశోక్, రానాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికీ ప్రజల గుండెలలో నరేంద్రమోడీ

బచ్చన్నపేట, డిసెంబరు8 ప్రభాతవార్త :
గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి ఎన్నికల్లో ప్రజలు వరుసగా ఏడవసారి కూడా నరేంద్రమోడీ అధికారాన్నే కోరుకున్నారు. ఈ విజయం గుజరాత్ ప్రజలందరికి కాదు యావత్ దేశం మొత్తం బీజేపీవైపు అడుగులు వేస్తుంది. ప్రజలు నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి లక్ష్యంగా అధికారాన్ని కోరుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన అవినీతిని ప్రజలు వరుసగా ప్రతీ ఒక్క రాష్ట్రంలో బీజేపీకి సపోర్టుగా నిలబడుతున్నారు. అలాగే తెలంగాణలో ప్రజలు కమలంవైపు అడుగులు వేస్తున్నారని వచ్చేది డబల్ ఇంజన్ సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, నగేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్‌రెడ్డి మృతిపట్ల ఎమ్మెల్యే నివాళులు

జఫర్‌గడ్, డిసెంబరు8 ప్రభాతవార్త :
మండలంలోని కూనూరు గ్రామానికిచెందిన మూలగుండ్ల ఉప్పల్‌రెడ్డి గుండెపోటుతో మృతిచెందడంతో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, సర్పంచ్ కుమార్, జక్కుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## గుజరాత్‌లో విజయంపట్ల బీజేపీ విజయోత్సవ ర్యాలీ

జనగామ టౌన్, డిసెంబరు8 ప్రభాతవార్త :
గుజరాత్‌లో ఏడోసారి బీజేపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా గురువారం విజయోత్సవ ర్యాలీని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి మఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ విజయోత్సవ ర్యాలీ జనగామ చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్ వరకు నిర్వహించడం జరిగింది. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ గుజరాత్‌లో అనూహ్యామైన విజయం బీజేపీ చేజిక్కించుకుందని, వరుసగా ఏడుసార్లు బీజేపీ జెండా ఎగురవేయడం జరిగిందని, ఇది చారిత్రాత్మక విజయం అన్నారు. 2023లో జరిగే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేస్తామని దీనికి గుజరాత్ ఎన్నిక నాంది అని ఇదే సరైన సమయం అని భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు కంకణబద్దులై క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడరమేష్, శివరాజ్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వారణాసి పవన్‌శర్మ, మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్త, గిరిజన మోర్చ నాయకులు దేవర ఎల్లయ్య, ఓబీసీ మోర్చజిల్ల అధ్యక్షులు గుజ్జుల నారాయణ, యువమోర్చ నాయకులు మహిపాల్, గిరిజన మోర్చ నాయకులు రామ్‌కోటినాయక్, పెద్దోజు జగదీష్, సంపత్, సందీప్, మహేష్, చంద్రం, కాసుల శ్రీను పాల్గొన్నారు.



## ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలపై తక్షణమే స్పందించాలి

### -సమ్మె సైరస్ మోగడం ఖాయం

### -జిల్లా జేఏసీ చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు8 ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలపై తక్షణమే స్పందించకుంటే మరోమారు సమ్మె సైరన్ మోగించడం ఖాయమి జనగామ జిల్లా వీఆర్‌ఏల జేఏసీ చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్ తెలిపారు. గురువారం జయరాజ్ మాట్లాడుతూ వీఆర్‌ఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం గతంలో 80రోజులు రాష్ట్రంలోని 23వేల మంది వీఆర్‌ఏలు సమ్మెచేయడం జరిగిందన్నారు. ఆ సమ్మెకాలంలో ప్రభుత్వం తమను చర్చలకు ఆహ్వానించి మంత్రి కేటీఆర్ అలాగే సీఎస్‌తో మూడు దఫాలుగా చర్చలు జరిపినా ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. చర్చల్లో భాగంగా మునుగోడు ఎన్నికలు జరిగిన తరువాత తమ సమస్యలు తీర్చుతామని చెప్పడమే కాకుండా సమ్మె సమయంలోని జీతాలు కూడా ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ జీతాలు ఇవ్వకపోగా ప్రతీ పనిలో వాడుకుంటున్నారని బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీ మేరకు పేస్కేల్ జీవో విడుదల చేయాలన్నారు. ఉద్యోగ భద్రతతోపాటు అర్హులైన వారికి పధోన్నతులు ఇవ్వాలని అలాగే 55సంవత్సరాలు దాటిన వీఆర్‌ఏ వారసుకులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలోపు తమ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ప్రకటించడానికి వెనుకంజ వేయబోమని జయరాజ్ హెచ్చరించారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి

రఘునాథపల్లి, డిసెంబరు8 ప్రభాతవార్త :
మండలంలోని వివిధ గ్రామాలలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను వెలికితీయాలని, ఆక్రమించుకున్న సదరు వ్యక్తులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్‌చేశారు. గురువారం వారి బృందం మండలకేంద్రంతోపాటు అశ్వరావుపల్లి గ్రామంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను, భూమిలేని దళిత నిరుపేదలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలోని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కొద్దిమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, ఇవన్నీ గ్రమాల్లోని పేదలకు చెందాల్సినటువంటి భూములేనని అన్నారు. ప్రభుత్వం దళితులకు మూడుఎకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసి ఏళ్లుగడిచిన తరువాత భూములు లేవని చేతులెత్తేయడం సిగ్గుచేటన్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో నిలబడి పరిశీలిస్తే ఇప్పటికి వందల ఎకరాల భూమి ఉంటుందని, వాటిని వెలికితీయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరితోపాటు రాజకీయ ఒత్తిడులు కూడా కారణం అవుతున్నాయన్నారు. మేకలగట్టు గ్రామంలో అన్యాక్రాంతమైన, దౌర్జన్యంగా లాక్కున్న భూదాన యజ్ఞ భూములను వెలికి తీసినందుకు మండల రెవెన్యూ అధికారులకు ఈసందర్భంగా అభినందనలు తెలియచేశారు. అలాగే అక్కడ వెలికి తీసిన మొత్తం భూములను ఆగ్రామ దళితులకే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కొలిపాక చంద్రయ్య, యాదగిరి, బుచ్చయ్య, రామచంద్రం, వెంకటమల్లు, ఐలోని లచ్చవ్వ, యాదవ, కోమలత, ఉపేందర్, రాజు,రమేష్, పాల్గొన్నారు.



# కాటారం వార్త

# మన ఊరు మన బడి పనులను వేగవంతం చేయాలి

*భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త*


మన ఊరు మన బడి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి సబితాఇంద్రారెడ్డి కలెక్టర్‌లను ఆదేశించారు. మన ఊరు మన బడి పనుల పురోగతిపై గురువారం మంత్రి, టిఎస్ఈడబ్ల్యూఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీదేవసేనలతో కలసి 33 జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి దశలో చేపట్టిన 9123 పాఠశాలల్లో 30 లక్షల కంటే అధిక వ్యయం ఉన్న పాఠశాలల్లో కేవలం 15 శాతం మాత్రమే గ్రౌండ్ పనులు అయ్యాయని, స్థానిక ఎంఎల్ఎ, ప్రజాప్రతినిధుల సహకారంతో సమన్వయం చేసుకుంటూ నామినేషన్ పద్ధతిలో పాఠశాలల్లో పనులను చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో రెండు మోడల్ పాఠశాలలను ఎంపిక చేసుకున్నామని, డిసెంబర్ నెలాఖరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1200 పాఠశాలలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. మోడల్ పాఠశాలలను ఆకర్షనీయంగా తీర్చిదిద్దాలని, 10 శాతం గ్రీన్ బడ్జెట్‌కు వినియోగించి పచ్చదనం



పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 1200 మోడల్ పాఠశాలల్లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు చర్యలు తీసకున్నామని, క్షేత్రస్థాయిలో రెడ్కో అధికారులకు అవసరమైన సహాయం అందించి పూర్తి చేయాలన్నారు. మోడల్ పాఠశాలల్లో పాత పర్నిచర్‌ను తొలగించి, బీరువాలకు రంగులు వేయించాలని, పాతపడిన పర్నిచర్‌ను మార్గదర్శకాల ప్రకారం కండెం చేయాలన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 130 కోట్లు విడుదల చేసిందని, వాటిని సమర్ధవంతగా వినియోగిస్తూ పారిశుద్ధ్యం, టాయిలెట్స్ నిర్వహణ చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ప్రాధమిక పాఠశాలల్లో రీడింగ్ కర్నెర్స్ గ్రంధాలయాల ఏర్పాటుకు అవసరమైన పుస్తకాల కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశామని, గ్రంధాలయాల ఏరా ్పటుకు పాఠశాలలను ఎంపిక చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 22 మోడల్ పాఠశాలల్లో డిసెంబర్ చివరి నాటికి పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ వీడియో కాన ్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెందిన యువకుడు ఆత్మహత్య

*మల్హర్‌రావు, డిసెంబర్ 8, ప్రభాతవార్త*



జీవితంపై విరక్తి చెంది మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన జనగామ రవి(26) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కొయ్యూరు పోలీసులు, మృతునికి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..తాడిచర్ల గ్రామానికి చెందిన జనగామ రవి ఇదే గ్రామానికి చెందిన లావణ్యను సంవత్సరం క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. గత ఆరు నెలలుగా మద్యానికి అలవాటు పడిన రవి భార్యను నిత్యం కొడుతుండే వాడని పది రోజుల క్రితం భార్య తన తల్లిగారింటికి వెళ్లి పోయినట్లు తెలిపారు. జీవితంపై విరక్తి చెందిన ఈనెల 6న ఇంటి నుంచి బయటకు వెళ్లిన రవి గురువారం గ్రామంలోని గైెండ్లపల్లి సమీపంలో ఉన్న తుమ్మపోదల్లో ఉరి వేసుకొని ఉన్నట్లు తన మరిది అనీల్ ద్వారా తెలుపుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కాటారంలో అద్లేటిక్స్ ఎంపిక పోటీలు

*కాటారం, డిసెంబర్ 08, ప్రభాతవార్త*

ఈనెల 12న జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్లేటిక్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో కాటారం మండల కేంద్రంలో ఎంపిక పోటీలు నిర్వహించటం జరుగుతుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని తెమ్మన్నకుంటలోని క్రీడా మైదానంలో ఉదయం 8 గంటలకు అండర్ 16, 18, 20 బాలబాలికలకు వివిధ విభాగాల్లో నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేసి ఈనెల 18న మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు హాజరు కావాలని కోరారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*కాటారం, డిసెంబర్ 08, ప్రభాతవార్త*

గారేపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంను పీఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి గురువారం ప్రారంభించారు. మండలంలోని దన్వాద, శంకరంపల్లి, మర్రిపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, ఎంపిటీసీ బోడ మమతనరేష్, డైరెక్టర్‌లు జక్కుల అజయ్‌కుమార్, రాజునాయక్, దండ్రు రాజయ్య, సర్పంచ్‌లు జంగిలి నరేష్, అంగజాల అశోక్, గుంటి లక్ష్మి, ఉపసర్పంచ్ ముక్కెర రవి, మాజీ చైర్మన్ తులే ్సగారి శంకరయ్య, రైతులు జంగిలి శ్రీనివాస్, పుట్ట బాపు, కలినేని వెంకటస్వామి, జక్కుల రాజయ్య, చంద్రయ్య, సమ్మయ్య, సురేందర్, సీఈఓ ఎడ్ల సతీష్ పాల్గొన్నారు.



## మండల స్థాయి వ్యాసరచన పోటీలు

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త*

సహచట్టం రక్షణ వేదిక ఆద్వర్యంలో అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై మండల స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రధాన కార్యదర్శి కమలాపురం విజేందర్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో ఈనెల 13న మద్యాహ్నాం రెండు గంటలకు 8,9,10 తరగతులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాందాస్ నాయక్

*జూలూరుపాడు, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

మండలంలోని రాజారావుపేట గ్రామ నివాసి లేళ్ల శ్రీను, మానస దంపతుల కుమార్తెలు రమ్యశ్రీ, అక్షితల వస్త్రాలంకరణ వేడుకలో వైరా టీపీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ ఆశీర్వదించారు. అక్షింతలు వేసి నిండునూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని చెప్పారు. ఆయన వెంట బొడ్డు కృష్ణయ్య, మంద బాబు, తాళ్లూరి అచ్చయ్య, భూక్యా హుస్సేన్, లేళ్ల వెంకటయ్య, వెంకట నారాయణ, బుడిగి రామారావు, బానోత్ బాబు ఉన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

త్రీ ఇంక్లైన్ ఏరియాకు చెందిన ఎస్కే శంషాద్‌బేగం అనే మహిళ బుధవారం ఒక ఆటో లో ఎంజీరోడ్‌లోని రైతు మార్కెట్ దగ్గరకు షాపింగ్ నిమిత్తం వచ్చి ఆటోలో తన హ్యాండ్‌బ్యాగ్ మర్చిపోయింది. అందులో లక్ష రూపాయలు విలువైన బంగారు ఆభరణాలు ఉండిపోయాయి. ఆమె వెంటనే త్రీ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వగా సీసీ కెమెరాలను పరిశీలించి చిట్టిరామవరం గ్రామానికి చెందిన భిక్కులాల్ (అయ్యప్ప మాలధారి) అనే వ్యక్తి ఆటోగా గుర్తించి అతన్ని పిలిపించగా అతడు తన ఆటోను చెక్ చేయగా సీట్ కింద పడిపోయిన పర్సును యధాతథంగా తెచ్చి పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. ఫిర్యాదురాలిని పిలిపించి పోలీసుల సమక్షంలో ఆమెకు పర్సు ను అప్పగించాడు. అందులో ఉన్న బంగారం, వెండి వస్తువులు యధాతథంగా ఉన్నాయని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ భిక్కులాల్‌ని త్రీటౌన్ సీఐ అబ్బయ్య అభినందించారు.



## కుంటలో పడి మృతి చెందిన ఇద్దరు బాలురు

*రేగొండ, డిసెంబర్ 08, ప్రభాతవార్త*



రేగొండ మండలం దుంపిల్లపల్లి గ్రామ శివారులోని కుంటలో పడి ఇద్దరు బాలురు మృతి చెందిన సంఘటన ఆ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో తాటికంటి రమేష్ ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా అతని భార్య సునిత పెద్దక్క భాగ్యలక్ష్మి తన ఇద్దరు కుమారులతో కలసి దశదినకర్మ కార్యక్రమంకు రావటం జరిగింది. కాగా గురువారం భాగ్యలక్ష్మికి చెందిన కుమారుడు వర్షిత్ (8), చెల్లె రాణి కుమారుడు పరశురాం (13) ఇద్దరు కలసి బహిర్భూమి కోసం వెళ్లగా పక్కనే గల కుంటలో పడి ఇద్దరు బాలురు మృతి చెందారు. మృతి చెందిన వారిలో వర్షిత్ మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన వాడు కాగా పరుశురాం భూపాలపల్లి మండలం గుడాడుపల్లికి చెందిన వాడు. ఈ మేరకు రేగొండ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఇద్దరు బాలురు కుంటలో పడి మృతి చెందిన సంఘటన ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

## గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ విజయంపై సంబురాలు

*జూలూరుపాడు, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

గుజరాత్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రమైన జూలూరుపాడులో బీజేపీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ వరుసగా ఏడోసారి 156 సీట్లలో ఘన విజయం సాధించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నున్న రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, భూక్యా శ్రీను, సిరిపురపు ప్రసాద్, భూక్యా రాజేష్, పుల్లారావు, నరేష్‌లు పాల్గొన్నారు.



# కేంద్రానికి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర సర్కార్

### -ప్రవేటీకరణకు మద్దతు

**భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రవేటీకరణ విధానంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలుపుతున్నందున సింగరేణి బ్లాకులను ప్రవేట్‌పరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్ ఆరోపించారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి సంస్థ ఏటా 1000 కోట్ల మేర లాభాలను ఆర్జిస్తున్న క్రమంలో తెలంగాణలో గల బొగ్గు బ్లాకులను ఇతర ప్రవేట్ సంస్థలకు అప్పగించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బొగ్గు గనులు ప్రవేట్ పరం కావటానికి కారణం టిఆర్ఎస్ సపోర్టు ఉందని ఇటివల జరిగిన పార్లమెంట్



సమావేశాల్లో టిఆర్ఎస్ ఎంపీలు తీర్మానం చేసిన ఫైల్ పైన సంతకాలు చేశారని, దీంతో ప్రవేటీకరణకు మద్దతు ఇస్తున్నట్లు రుజువు అయిందని అన్నారు. 2014 నుండి సింగరేణి సంస్థలోని పలు విభాగాల్లో ప్రవేట్ కార్మికులను వినియోగిస్తున్నప్పటికి కేంద్రం ఎందుకు అడ్డుచెప్పటం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనిలో 6 ఎస్‌డిఎల్ యంత్రాలను దించినప్పుడు సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్, ప్రాతినిధ్య సంఘం ఏఐటియుసి, బీఎంఎస్ సంఘాలు ఎందుకు అడ్డుకోలేదని అన్నారు. నాడు లక్షా ఇరవై వేల మంది కార్మికులు కలిగిన సింగరేణిలో నేడు 43 వేలకు చేరేందుకు కారకులు ఎవరనే విషయం కార్మికులకు తెలుసు అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాధించుకున్నది ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేసేందుకు కాదని అన్నారు. తెలంగాణ వచ్చేందుకు పోరాటం చేసిన వారిని కాదని వ్యతిరేకించిన వారిని అధికారంలో కూర్చోపెట్టినందున సింగరేణి ప్రవేటకరణకు నాంది పడిందని అన్నారు. రానున్న రోజులలో సింగరేణి ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఐఎన్‌టియుసి పోరాట కార్యక్రమాలను చేపడుతుందని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు రఘుపతిరెడ్డి, అశోక్, బి మదుకం రెడ్డి, సిరంగి రాజయ్య, బానోతు రాములు, శనిగరం శ్రీనివాస్, శ్రీనివాస్, పొనగంటి క్రిష్ణ, గట్టు రాజు, కూతురు కుమారస్వామి, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## సన్‌వ్యాలీ విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి పట్టణంకు చెందిన సన్‌వ్యాలీ స్కూల్ విద్యార్థి సాయి నిఖిల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. హైదరాబాద్ పట్టణంలో నవంబర్ 24వ తేదీన జరిగిన 7వ రాష్ట్ర స్థాయి వాటర్ పోలో (స్విమ్మింగ్) పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి కేరళ రాష్ట్రంలో ఈ నెల 26 నుండి 28 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గురువారం సాయి నిఖిల్‌ను పాఠశాల కరస్పాండెంట్ సురేష్ కుమార్, శ్రీధర్ పటేల్ అభినందించారు.

## మిర్చి పంటలో క్షేత్ర ప్రదర్శన.




**చిట్యాల, డిసెంబర్ 08, ప్రభాతవార్త**
మండలంలోని ఇదేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన బుర్ర రాజు మిర్చి పంటలో బుధవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ధాత్రి సీడ్ కంపెనీకి చెందిన హాసిని 99 రకం మిర్చి విరివిగా కాసిందని ఎకరాకు సుమారు 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని కంపెనీ రిజనల్ మేనేజర్ రాజు, డిస్ట్రిబ్యూటర్ సతీష్‌లు తెలిపారు. 40 గ్రామాలకు చెందిన సుమారు 400 మంది రైతులు క్షేత్ర ప్రదేశంలో పాల్గొని మిర్చి పంటను తిలకించారు. కార్యక్రమంలో రైతులు ఆరేపల్లి మల్లయ్య, పుల్లూరి సతీష్,పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి.

### -జెడ్పిటిసి గొర్రె సాగర్



**చిట్యాల, డిసెంబర్ 08, ప్రభాతవార్త**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో జడల్‌పేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని చిల్లర వ్యాపారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు నేరుగా వాళ్ళ ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని తేమ లేకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు ఆకుల రవీందర్, కామిడి రత్నాకర్ రెడ్డి, నారాయణరావు, పులి వెంకట్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, ఎంపిటిసి అనిల్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, కో ఆప్షన్ సభ్యుడు రాజ్ మహమ్మద్, మాజీ మార్కెట్ కొత్తూరి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, మండల ప్రదాన కార్యదర్శి రవీందర్రావు, నాయకులు కట్కూరి నరేందర్, చింతల రమేష్,, పాండ్రాల వీరస్వామి అల్లం రవీందర్, గుండా రవీందర్, మాస్ రమేష్, ఆరేపల్లి తిరుపతి, నాయకులు,పాల్గొన్నారు.

## మూడు రోజలూప్రతిష్టా కార్యక్రమాలు

**భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త**
శ్రీశ్రీశ్రీ శ్రీ లక్ష్మి, భూలక్ష్మి సమేత శ్రీ వేయినామాల వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట యజ్ఞ మహోత్స వాలను ఈనెల 9,10, 11 వరకు నిర్వహించటం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ బండారి రమేష్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలోని శ్రీ చతురూప అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ప్రతిష్ఠాపన కార్యక్రమం బ్రహ్మశ్రీ అత్తలూరి బాలశంకర శాస్త్రీ, దేవాలయ ప్రధాన అర్చకులు కొదురుపాక కృష్ణమాచార్యులు ఆద్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని, భక్తులు ఈ కార్యక్రమంకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## రామకృష్ణ మఠ్ స్వామిని కలసిన గ్రంధాలయ చైర్మన్

**భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**



రామకృష్ణ మఠ్ తెలంగాణ అద్యక్షుడు బోధ మైనాంద స్వామిని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మర్యాద పూర్వకంగా కలసి జిల్లా గ్రంధాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన స్వామి గ్రంధాలయంకు బుక్స్, మౌళిక సదుపాయాలను కలి ్పస్తామని హామీ ఇచ్చారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, బిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతమ్‌రెడ్డిల ఆద్వర్యంలో ఉచితంగా పుస్తకాలతో పాటు నిరుద్యోగులకు ఉచిత శిక్షణ కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందని, అంతే కాకుండా 100 పడకల ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా భోజన సౌకర్యం కలి ్పస్తున్నట్లు తెలిపారు. ట్రస్టు చేపడుతున్న సేవలను స్వామి అభినందించారు.



**జయశంకర్ వార్త**
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం రూ. 2 కోట్ల వ్యయంతో కమ్యూనిటి హాల్ నిర్మా ణంకు ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సింగరేణి, ప్రవేట్ వ్యక్తులకు సంబందించిన కమ్యూనిటి హాల్స్ ఉన్నప్పటికి ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం పంక్షన్ హాల్, డైనింగ్ హాల్‌ను నిర్మించటం జరుగుతుందని, ఈ కమ్యూనిటి హాల్‌కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటి హాల్‌గా నామకరణం చేసినట్లు ప్రకటించారు. త్వరలో ఈ కమ్యూనిటి హాల్‌ను ఏసిగా అభివృద్ధి చేయటం జరుగుతుందని వెల ్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి సిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమీషనర్ పూజారి అవినాష్, కౌన్సి లర్‌లు బద్ది సమ్మయ్య, ముంజాల రవీందర్, మేకల రజిత, చల్లా రేణుక, పిల్లలమర్రి శారదనారాయణ, సిరుప అనిల్, వజ్రమణి, ఎండి ఇరా ్ఫన్, నాయకులు కటకం జనార్ధన్, తాటి అశోక్, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కీర్తిరెడ్డి



**చిట్యాల, డిసెంబర్ 08, ప్రభాతవార్త**
మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన మృతులు పసుపు ఆగయ్య, మోత్కూరి కొమురయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జీ చందుపట్ల కీర్తిరెడ్డి పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆమె వెంట మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకుడు చెక్క నరసయ్య, జిల్లా కార్యదర్శి రాజేందర్, ఓబిసి మండల అధ్యక్షుడు ఆనుప మహేష్ నాయకులు మోత్కూరి నరేష్, రాజు తదితరులు ఉన్నారు.

## ముష్క వెంకటేష్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన జె.ఎస్.ఆర్.టీం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 08:**
ఎల్కతుర్తి మండలంలోని జిలుగురు గ్రామానికి చెందిన గ్లోరకాపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ముష్క వెంకటేష్ యాదవ్ ఇటీవల మృతి చెందాగా వారి కుటుంబాన్ని బిజెపి నాయకులు జెఎస్ఆర్ జెన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని వ్యక్తం చెశారు. వారితో పాటు బిజెపి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కుమార స్వామి యాదవ్ ముష్క రవి వర్మ యాదవ్ ముష్క కొమురయ్య యాదవ్ కుక్కల రాజు రావుల సంపత్ యాదవ్ సురేందర్ యాదవ్ జనగానీ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి

**- వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బానోత్ సుజాత మంగీలాల్**

*మహబూబాబాద్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ వైఎస్ షర్మిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలనివైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బానోత్ సుజాత మంగీలాల్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు పర్యాయాలు టిడిపి పార్టీకి ద్రోహం చేసి శిఖండిలా వ్యవహరించి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపునకు సహకరించిన విషయం యావత్తు ఉమ్మడి వరంగల్ జిల్లాకు తెలుసు. అనంతరం మా అధినేత్రి షర్మిలమ్మ 3500 కిలోమీటర్లు పాదయాత్రలా 73 నియోజక వర్గాలను తాకుతూ లక్షల మందిని కలుస్తూ వారి యొక్క సమస్యలను తెలుసుకొని వారికి అధికారంలో వచ్చేది మన ప్రభుత్వమేనని భరోసా కల్పించారు. ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను తీర్చాలే కాని వ్యక్తిగత దూషణలకు పాల్పడవద్దన్నారు. వైస్సార్ 2009 వరకు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్స రాలవుతున్నా ఒక్క రైతుకు కూడా పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంటు సభ్యురాలు కవితకు 2009లో కాంగ్రెస్ పార్టీ తరపు నుండి వైస్సార్ రాజకీయ భిక్ష పెట్టారన్నారు. అది కూడా మర్చిపోయి పదవుల కొరకు వెన్నుపోటు పొడిచి రాజకీయ లబ్ధి కొరకు టీఆర్ఎస్ ప్రభుత్వంలోకి వచ్చారన్నారు. ఇప్పటికైనా మంత్రి సత్యవతి రాథోడ్ వైఎస్ షర్మిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా నియోజక వర్గ కోఆర్డినేటర్ రాములు నాయక్, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు రాము నాయక్, బయ్యారం మండలాధ్యక్షులు భూక్యా దశరథం, గార్ల మండలాధ్యక్షులు భాను, తదితరులు పాల్గొన్నారు.



# నెల్లికుదురు వద్దు దంతాలపల్లిలోనే ఉండాలి

**- ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రకటనపై భగ్గుమన్న బొడ్లాడ గ్రామస్తులు**

*దంతాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

గతంలో బొడ్లాడ గ్రామం నెల్లికుదురులో ఉన్నది. అయితే ప్రభుత్వం నూతన మండలాలు ఏర్పాటుచేయడంతో దంతాపల్లి గ్రామం మండల కేంద్రంగా ఏర్పాటయింది. గ్రామాల విభజనలో భాగంగా బొడ్లాడ గ్రామాన్ని దంతాలపల్లి మండలంలో అధికారులు కలిపారు. ఇదంతా గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎవరి పనులు వారే చేసుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలోనే గత కొన్ని రోజుల క్రితం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నెల్లికుదురు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే దంతాలపల్లి మండలంలో కలిపిన బొడ్లాడ గ్రామాన్ని మళ్లీ నెల్లికుదురు మండలంలో కలిపేందుకు కృషి చేస్తానని చెప్పటంతో గురువారం మండలంలోని బొడ్లాడ గ్రామ సర్పంచ్ మంద సుశ్మిత ఆధ్వర్యంలో గ్రామస్థులతో పాటు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామాన్ని మళ్లీ నెల్లికుదురు మండలంలో కలపకుండా దంతాలపల్లి మండలంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చేసిన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యులు పద్మ, శోభ, రాములమ్మ, భద్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

**- నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి**

**- కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థులు**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేసి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విద్యార్థులతో కలిసి సంఘ నాయకులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావల్సిన ఫీజు రీయంబర్స్‌మెంటు బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలకు భవనాలు నిర్మించాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు వసతి గృహాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు నాగరాజు, కోశాధికారి మహేష్, నిష్మా, విజయ్, సుష్మంత్, బాలకృష్ణ, ఉష, లావణ్య, కావ్య, దిలీప్, శివాజి, వివేక్, పాల్గొన్నారు.




# భూమి హక్కుపత్రం కోసం కదిలిన ఏజెన్సీ రైతులు

**- ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నాం**

**- కలెక్టర్ కార్యాలయ ముట్టడి**

*మహబూబాబాద్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

అనేక సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో సమానంగా గిరిజనేతరులమైన మేము పోడు భూములను సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని రైతులు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో రైతులు గిరిజనేతరుల రైతు సేవాసంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కొంత మంది గిరిజనులతో పాటు గిరిజనేతర రైతులకు హక్కు పత్రాలు ఇవ్వగా ఇంకా ఏజెన్సీ ప్రాంతంలో వేలల్లో రైతులు పోడు భూములకు హక్కు పత్రాలు లేక ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో 2005 సంవత్సరం కన్నా ముందు నుండి పోడు భూములను చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చి సుమారు 9 సం॥లు కావస్తున్నా హామీలు తప్ప అమలు కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జిల్లాలోని గూడూరు, గంగారం, కొత్తగూడ, బయ్యారం ప్రాంతాల నుండి హక్కు పత్రాలు పొందని రైతులు సుమారు 5 వేల మంది స్వచ్ఛందంగా ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలోని అధికారులకు అందచేశారు.







# పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలి

**- సిపిఎం మండల నాయకులు రాజన్న**

*మరిపెడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పట్టణంలో సామాన్య ప్రజల నడ్డి విరిచేలా పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని సిపిఎం మండల నాయకులు బానాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రధాన రహదారిపై వస్త్ర వ్యాపారస్తులు, కిరాణం, స్వర్ణకారులు, ఫెర్టిలైజర్స్ దుకాణదారులు సిపిఎం నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న మరిపెడను మున్సిపాలిటీ పేరుతో ఇంటి పన్నులను 20 శాతం పెంచి ప్రజలను అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పన్నులు విపరీతంగా పెంచడం తప్ప అభివృద్ధి మాత్రం ఏమి జరగలేదన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మరిపెడ మున్సిపాలిటీ అవతరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతచారి, మధుసూధన్, సుహాసిని, వెంకన్న, రాంబాబు, అశోక్, వ్యాపార వేత్తలు లింగయ్య, గణేష్, అజయ్, రాజ్‌కుమార్, వీరన్న, భద్రయ్య, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ విజయోత్సవం

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీవిజయం సాదించండంతో మానుకోటలోని కాంగ్రెస్ శ్రేణులు గురువారం బెల్లయ్యానాయక్ క్యాంపు కార్యాలయంలో విజయోత్సం జరిపారు. టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్బంగా మాజీ జడ్పిటిసి సభ్యులు జిల్లా నాయకులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో మోడి ప్రభుత్వం ఇంతకు ముందు ఉన్నటు వంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అంగబలంతో అర్ధబలంతో అధికారబలంతో లాక్కున్నారని కానిప్రజలు కాంగ్రెస్‌వైపుగా ఉన్నారని తిరిగి కాంగ్రెస్ పార్టీని బారిమెజార్టితో అదిరించారని అన్నారు. రాబోయే రోజుల్లో పార్లమెంటు ఎన్నికల్లో అదేవిదంగా రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అదికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించిన హిమాచల్‌ప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు, ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్రకార్యదర్శి గుగులోత్ వెంకట్ , ఎస్సీ సెల్‌రాష్ట్ర కార్యవర్గసభ్యులు తిప్పర్తి శ్రీదర్ , పట్టణ ఓబిసి అద్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఓబిసి నాయకులు బడేటి కర్ణాకర్ మండల నాయకులు కొత్త యుగేందర్, గాడిపెల్లి సునీల్, బాదరవి, సురువు వెంకన్న ముత్తయ్య, శివ, దిలీప్‌తదితరలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి


*బయ్యారం డిసెంబరు 8 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు జిఓ నెంబరు 317 భాదితులకు వారు చేసుకున్న అప్పీల్లను పరిష్కరించి వారికి న్యాయం చెయ్యాలని టియుటిఎప్ జిల్లా అద్యక్షుడు మురళీకృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బి కృష్ణమూర్తి అద్యక్షతన గురు వారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అయన మాట్లాడుతూ ఉద్యోగ పాద్యాయులకు ఇవ్వవల్సిన 3డిఎలను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు.

## టిజిబి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండలంలోని కుశ్నపల్లి గ్రామంలో గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు బెజ్జూర్‌శాఖ ఆధ్వర్యంలో రమేష్ కల్చరల్ టీం కళాబృందం వారు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులుగా చేరి డబ్బులును పొదుపు చేసుకుంటే బ్యాంకులో పొదుపు చేసుకున్న డబ్బుకు పూర్తి రక్షణ ఉంటుందని వడ్డీకూడా లభిస్తుందని మేనేజర్ రవీందర్ తెలిపారు. అలాగే పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, అటల్ పెన్షన్ యోజన లాంటి సమాజిక భద్రత పథకాలు అతితక్కువ ప్రీమియం చెల్లింపుతో జీవిత భీమా లభిస్తుందని, ప్రజలు వడ్డీ వ్యాపారుల వద్దద డబ్బు తీసుకుని మోసపోకూడదని, బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు పొందవచ్చని రాయితీ రుణాలు కూడా పొందవచ్చని, రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించాలని ఆయన అన్నారు. బ్యాంకు ఖాతాదారులు ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని అపరిత నెంబర్ నుండి సందేశాలు, ఫోన్ కాల్‌లకు స్పందించకూడదని, ఎవరికి ఓటీపి చెప్పకూడదని తెలియకుండా ఏమైనా తప్పుడు లావాదేవీలు జరిగితే బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమలంఓ సర్పంచ్ వడ్డెపల్లి లావణ్య శ్రీనివాస్, సెర్ప్ సీసీలు భద్రయ్య,భవంతి, గ్రామస్థులు పాల్గొన్నారు.




## బ్యాంకర్లు రుణలక్ష్యాలను చేరుకోవాలి

### ... జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

ప్రభుత్వ రంగ బ్యాంకులు రైతులకు ఇవ్వాల్సిన రుణ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి బ్యాంకుల రుణలక్ష్యాలపై నిర్వహించిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు. బ్యాంకర్ల రుణ లక్ష్యం 1492 కోట్లు నిర్ణయించినట్లు తెలిపారు. దీనిలో ఎస్‌బీఐ 73 కోట్ల రుణాలను అందజేసిందని,తెలంగాణ గ్రామీణ బ్యాంకు 46శాతం మీద రుణాలు అందజేసిందన్నారు. ప్రైవేటు బ్యాంకులైన హెచ్‌డ ఎఫ్‌సి,ఐసీఐసీఐ ఇలాంటి బ్యాంకులతో పోల్చినప్పుడు తక్కువగా ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల లింకేజి రుణాలు 169 కోట్లు కాగా 170 కోట్లు అందజేసినట్లు తెలిపారు. రుణాలు అందించడంలో సంక్షేమశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్సీ సంక్షేమశాఖలో పెండింగ్ రుణాల మంజూరు వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. డైరీ ఫారాలు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించి వారికి రుణాలు అందించి పాల ఉత్పత్తులు పెంచాలని సూచించారు. ప్రైవేటు ఉద్యోగులకు కూడా ఎస్‌బిఐ ద్వారా గృహ రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ పంట రుణాలు, రైతుబంధు లాంటి రుణాలు మహిళలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సమీక్షలో ఎల్‌డిఎం హన్మంతు, డిటిడిఓ మణెమ్మ, సంబంధితశాఖ అధికారులు, బ్యాంకర్లు,పాల్గొన్నారు.




## కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీటీంపై అవగాహన ర్యాలీ

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

కుమ్రం భీం జిల్లా ఎస్పీ కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులచే షీటీం సభ్యులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం పనితీరు. మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషన్ మీడియా వేధింపులు తదతర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్యలక్ష్మి, షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.+




## అయ్యప్పలకు ఆర్టీసి సేవల ఫ్లెక్సీ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

శబరిమలై యాత్రకు వెళ్లే అయ్యప్పల కోసం ఆర్టిసి ఇస్తున్న ప్రత్యేక రాయితీ సేవలకు సంబంధించి ఫ్లెక్సీని గురువారం పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో స్వాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీధర్, గురుస్వామి గాదివేని మల్లేష్ మాట్లాడుతూ శబరిమలై యాత్రకు వెళ్లే భక్తులకు 36 సీట్లతో కూడిన సూపర్ లగ్జరి, 40 సీట్లతో కూడిన డిలక్స్, 49 సీట్ల ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. డిసెంబర్ 31లోపు బుకింగ్ చేసుకున్న వారికి 10శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. అదే విధంగా బస్సులో 5 గురు వ్యక్తులకు (ఇద్దరు స్వాములు, ఇద్దరు వంట వాళ్లు, ఒక గురు స్వామి)కి ఉచిత ప్రయాణం ఇవ్వనున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాముల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి ఆధ్వర్యంలో ఇస్తున్న సేవలకు స్వాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని స్వాములు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వేణుగోపాల్, విశాల్,వెంకట్‌గౌడ్,చంద్రమోహన్, శ్రీనివాస్,మహేష్, తదితరులు ఉన్నారు.

## ఆహారంలో చిరుధాన్యాలు చేర్చాలి

**జైనూర్,ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరు రోజువారిగా తినే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చాలని మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు చిర్లె లక్ష్మణ్ అన్నారు. గురువారం ఐసీడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని దుబ్బగూడా గ్రామంలో నిర్వహించిన పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. పౌష్టికాహార లోపం వల్ల అనేక రోగాలు సంభవిస్తాయని, రక్తహీనతకు ముఖ్యకారణం పౌష్టికాహార లోపమన్నారు. రైతులు వారివారి పంటల్లో చిరుధాన్యాలు సైతం పండించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి పొందాలని, గర్భిణిలు, బాలితంలు, చిన్నారులు, కిషోరబాలికల కోసం ప్రభుత్వం పౌష్టికాహార కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని లబ్దిదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడిపో ఇందిరమ్మ, సర్పంచ్ మడావి భీంరావు, సూపర్‌వైజర్ పింటుబాయి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు ఉన్నారు.



## గుడుంబా పట్టివేత

**దహెగాం,ప్రభాతవార్త :**

అక్రమంగా తరలిస్తున్న నాటుసారాను పట్టుకున్నట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన జర్పుల మోహన్, అజ్మీర రాజ్‌కుమార్‌లు నాటుసారా తరలిస్తున్నారని ముందస్తు సమాచారంతో గ్రామ బస్‌స్టాండన వద్ద వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న 25 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# తొర్రూరు వార్త

## మానుకోటలో బిజెపి సంబరాలు

**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**

గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో బిజెపి కనివిని ఎరుగని రీతిలో బారి మెజార్టీతో గెలవడంతో మానుకోటలోని బిజెపి నేతలు గురువారం సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా జిల్లాఅద్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు,జిల్లా ఉపాద్యక్షుడు వైస్‌యంపిపి యల్దిమల్లయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రజలు నరేంద్రమోడి నాయకత్వంను కోరు కుంటునాన్నరని అందుకు ఈ విజయమే తార్కాణమని అన్నారు..తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖామని ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈ ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చడానికి సిద్దంగా ఉన్నారని, బారి మెజార్టీని ఇచ్చిన గుజరాత్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాకోశాదికారి శ్యామ్‌శర్మ, నియోజకవర్గకన్వీనర్ మరరళీ,పట్టణ అద్యక్షుడు అకులశ్రీనివాస్, సీనియర్ నాయకులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి,భద్రయ్య,పట్టణ ఉపాద్యక్షుడు మల్లం యశ్వంత్, పట్టణప్రదానకార్యదర్శి పల్లె సందీప్ తదితరులు ఉన్నారు.



## విద్యా సదస్సును జయప్రదం చేయాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

జాతీయ విద్యా విధానాన్ని పాలకులు రాజకీయ అవసరాలకు అనుగుణంగా రూపొందించుకొన్నారని టిపిటిఎఫ్ మండలాధ్యక్షులు రాచకొండ ఉపేందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యా విధానంపై అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 10న విద్యా సదస్సును ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సజ్జనం విద్యాసాగర్, గోవర్ధన్, శ్రీనివాస్, యాకయ్య, వెంకటేశ్వర్లు, కార్తీక్, రఫీక్, లింగారెడ్డి, మురళి, రవి, తదితరులు పాల్గొన్నారు.




## కడారి రాజు మృతి బాధాకరం, వారి కుటుంబాన్ని ఆదుకుంటాం

### ఎంపీపీ మేకల స్వప్న

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 08**

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో కడారి రాజు28 బుధవారం రోజున ఎప్పటిలాగేనే టిప్పర్ డ్రైవర్‌గా పని ముగించుకొని వడ్డేపల్లి లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో టిప్పర్ పంచారైనా విషయాన్ని తెలుసుకున్న రాజు కోమటిపల్లిలో ఫంక్షర్ కాగా రిపేర్ చేస్తున్న సమయంలో ఒక్కసారి ప్రమాదవ శాత్తు కింద పడిపోగా 108 సహకారముతో ఎంజీఎంకు తరలించాగా అప్పటికే మృతి చెందిన విషయాన్ని డాక్టర్లు నిర్దారించారు. విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రాణ స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## గూడూరులో గిరిజనేతర రైతుల ర్యాలీ

**గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనేతర రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండలంలోని గిరిజనేతర రైతులు గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మహబూబాబాద్‌లో నిర్వహించిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి తరలివెల్లే ముందు మండల పరిషత్ కార్యాలయం వద్ద సమావేశమైన గిరిజనేతర రైతులు అక్కడి నుండి తహసిల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సభల తీర్మానం మేరకు పోడు సాగులో ఉన్న గిరిజనేతర రైతులకు గిరిజన రైతులతో సమానంగా హక్కు పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేసారు. తరతరాలుగా పోడు జీవనంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతులందరికీ న్యాయం చేయాలన్న లక్ష్యంతో ప్రవేశపెట్టిన అటవీ హక్కుల చట్టంలోని కొన్ని లొసుగులను ముందు పెట్టి గిరిజనేతర రైతులకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గిరిజనేతర రైతులు తమ హక్కులను కాపాడుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కుందూరు శోభన్‌రెడ్డి, పెదకాసు కుమారస్వామి, కట్ల విష్ణు, మన్మోహన్‌రెడ్డి, చల్ల వెంకట్‌రెడ్డిలతో పాటు వెంగం పేట, చిన్నఎల్లాపురం, భూపతిపేట, సీతానాగారం, కొమ్ములవంచ, మర్రిమిట్ట, బొల్లెపెల్లి గ్రామాల గిరిజనేతర రైతులు పాల్గొన్నారు.



## ఓర్వలేని తనంతోనే సీతక్కపై ఆరోపణలు

### కాంగ్రెస్ నాయకుల ధ్వజం

**గంగారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

రోజురోజుకి జనాదరణ పెరుగుతున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క ఎదుగుదలను చూసి ఓర్వలేని తనంతోనే టిఆర్ఎస్ నాయకుడు, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆమెపై అర్థంలేని ఆరోపణల చేస్తున్నాడని, వీటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని గంగారం మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ పొనక పురుషోత్తం, ఎంపిపి సువర్ణపాక సరోజనలు డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితబంధు పథకానికి సంబంధించి ఎమ్మెల్యే సీతక్కపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగానే లబ్దిదారుల ఎంపిక జరిగిందన్నారు. ఎమ్మెల్యే పట్ల జెడ్పీ చైర్మన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలన్నారు. తన స్థాయిని దిగజార్చుకునేలా మాట్లాడడం ఆయనకు సరైంది కాదన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడడం విచారకరమన్నారు. నిరంతరం ప్రజల సమస్యలను తెలుసకుంటూ ప్రజల మధ్యనే ఉంటూ వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే సీతక్కను విమర్శించే అర్హత టిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. కాంగ్రెస్ నాయకుల పట్ల, కాంగ్రెస్ పట్ల ఇదే విధంగా వ్యవహరిస్తే ప్రజలే టిఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెపుతారన్నారు. ఈ సమావేశంలో కిసాన్‌సెల్ అధ్యక్షుడు ధనసరి సారయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె సయ్యద్, బిసి సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి తనీషాగౌడ్, మద్దెల సాంబయ్య, ఈసం సూర్యనారాయణ, ఈసంసారయ్య, కాంతారావు, సమ్మారావు తదితరులు పాల్గొన్నారు.



## 10న కేసముద్రంలో ఇఫ్టూ మహాసభ

**కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

కేసముద్రం మార్కెట్ పరిధిలో ఈనెల 10న ఇఫ్టూ ఏరియా మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర నాయకుడు శివారపు శ్రీధర్ తెలిపారు. ఈమేరకు గురువారం స్థానిక మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ కరపత్రాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం ప్రాంతంలో 1990లో ఏర్పాటైన ఇఫ్టూ అతి కొద్ది కాలంలోనే కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. కార్మికుల హక్కులతో పాటు నిబద్దతతో కూడిన పని భాధ్యతల పట్ల కూడా కార్మికులను చైతన్య పరుస్తున్నదన్నారు. ఈ ప్రాంతం నుండి కార్మికుల సమస్యలపై అనేక విజయాలు సాధించిన క్రమంలో ఇఫ్టూ తొర్రూరు డివిజన్ మండలాలను కలుపుకొని కేసముద్రం ఏరియా కమిటీగా ప్రథమ మహాసభ నిర్వహణకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మహాసభలో కార్మికులు పెద్దెత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ అనుబంధ తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు మిట్టగడుపుల వెంకన్న, రాష్ట్ర నాయకుడు బట్టమేకల రాజు, గుండెల సురేష్‌కుమార్, వీరేష్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాజేష్ పాల్గొన్నారు.



## ఎంపిఓను సన్మానించిన పంచాయతికార్మికులు

**గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

మండల పంచాయతి అధికారిగా ఇటీవల నూతనంగా భాధ్యతలు చేపట్టిన కె.చంద్రమోహన్‌ను మండలంలోని పంచాయతి కార్మికులు గురువారం సన్మానించారు. అనంతరం ఎంపిడిఓ విజయలక్ష్మిని కూడా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మండలంలోని గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది అందరికీ నెలనెలా క్రమం తప్పకుండా వేతనాలు అందేలా చూడాలని కార్మికులు విజ్ఞప్తి చేసారు. కాగా వేతనాల చెల్లింపు విశయంలో గ్రామపంచాయతీల వారీగా వివరాలు సేకరించి పెండింగ్‌లో ఉన్న వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని ఎంపిఓ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు లక్ష్మయ్య, గోపాల్, కుమారస్వామి, మొయినొద్దీన్, రామాచారి, బ్రహ్మయ్య, రాఘవేందర్‌రావు, ఐలయ్య, బాలకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహప్రతిష్టాపనోత్సవ వేడుకలో ఎమ్మెల్యే

**కేసముద్రం (ఇనుగుర్తి) డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ఇనుగుర్తి మండలం బాలుతండా గ్రామపంచాయతి శివారు వీరారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి గుడిలో గురువారం చేపట్టిన విగ్రహప్రతిష్టాన వేడుకలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, సర్పంచ్ రామన్ననాయక్, దీకొండ వెంకన్న, వీరు, శ్రీనివాస్, చంద్రయ్య, దేవేందర్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.






## కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్లిన రైతులు

**గంగారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పోడు గర్జన పేరుతో గిరజనేతర రైతులు గురువారం చేపట్టిన కార్యక్రమానికి గంగారం మండలం నుండి



గిరిజనేతర రైతులు పెద్దెత్తున తరలివెళ్లారు. ఈమేరకు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మోటారు వాహనాల్లో తరలివెళ్లారు. గిరిజనేతర రైతులకు హక్కు పత్రాలు జారీ చేయాలని, రైతు బంధు, రైతు బీమా వర్తింపజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. జిల్లా కేంద్రానికి తరలివెళ్లిన వారిలో మండలంలోని పెద్ద ఎల్లాపురం, కోమట్లగూడెం, కామారం, మామిడిగూడెం, దుబ్బగూడెం, మడగూడెం గ్రామాలకు చెందిన గిరిజనేతర రైతులు ఉన్నారు.

## మర్రిగూడెంలో సువర్ణపాక పుల్లయ్య వర్ధంతి

**గంగారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు అమరజీవి సువర్ణపాక పుల్లయ్య 31వ వర్థంతిని మండలంలోని మర్రిగూడెం గ్రామంలో



గురువారం నిర్వహించారు. గ్రామంలోని ఆయన స్మారకస్థూపం వద్ద ఆయన కుటుంబ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, సర్పంచ్ మద్దెల సాంబయ్య, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ పెనక పరుషోత్తం, కోఆప్షన్ సయ్యద్, ధనసరి సారయ్య, ఈసం సూర్యనారాయణ, ఈసం సారయ్య, తనీషాగౌడ్, కాంతారావు, సమ్మారావు, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

**పాలకుర్తి, డిసెంబరు8 ప్రభాతవార్త :**

హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ భారీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ సీట్లను హస్తంపార్టీ దాటేయడంతో గురువారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బమ్మెర సర్పంచ్ నాగభూషణం, నాయకులు గడ్డం యాకసోమయ్య, మెరుగు ఉప్పలయ్య, పీఎస్‌సీఎస్ డైరెక్టర్ ముస్కుసుధాకర్, వార్డుసభ్యుడు గాదెపాక ఎల్లయ్య, బైరు భార్గవ్, మహేందర్, సురేష్, మహేష్, మాదరాజు యాకయ్య, సంపత్, సుధాకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు పరీక్షలకు ఏర్పాటుచేయాలి

## వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు పరీక్షలను సబ్ సెంటర్లలోనే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కంటి వెలుగు పరీక్షల ఏర్పాట్లపై జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్ సెంటర్లలో అవకాశం లేని చోట గ్రామ పంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, రైతు వేదికలు, కమిటీ హాలులో కంటి వెలుగు పరీక్షలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప వైద్యాధికారులు ఉమాగౌరి, అంబరీష, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**
జిల్లాలో మన ఊరు, మన బడి పాఠశాలల అభివృద్ధి పనులపై హైదరాబాద్ నుండి విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సెక్రటరి వాకాటి కరుణ, సంచాలకులు దేవసేన, ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్‌తో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. శశాంక మాట్లాడుతూ మన ఊరు, మన బడి ప్రణాళిక అభివృద్ధి పనుల ప్రగతి జిల్లాలో మొదటి విడతగా కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, శిక్షణా కలెక్టర్ పింకేష్ కుమార్, అధికారులు తనేశ్వర్, సురేష్, రాజేశ్వర్, బుచ్చయ్య, ముఖేష్, పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాము భద్రతలో అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఈవీఎం గోదాము భద్రతలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. శుక్రవారం హనుమకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు వరంగల్ కలెక్టర్ డా.గోపితో కలిసి వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గల ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. తాళం వేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను, సంబంధిత రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటింగ్, కౌంటింగ్‌కు ఈవీఎంలు కీలకమైనవని, ఎలక్షన్ కమీషన్ కూడా ఈవీఎంల భద్రత కోసం దృష్టి సారించిందని అన్నారు. ముందస్తు అనుమతి లేనిదే ఎవరినీ అనుమతించరాదన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసుచంద్ర, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిపై కలెక్టర్లతో సమీక్షించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధి పనులపై హైదరాబాద్ నుండి విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ సెక్రటరి వాకాటి కరుణ సంచాలకులు దేవసేన తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచన నుండి వచ్చిన ప్రతిష్టాత్మకమైన మన ఊరు మనబడి కార్యక్రమం అన్నారు. నిధుల కొరత లేదని పాఠశాలలో నాణ్యమైన పనులు చేపట్టి క్రీడా ప్రాంగణంతో పాటు పాఠశాలలను అన్ని సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దాలన్నారు. అవసరమైన చోట గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఉండి తీరాలన్నారు. పాఠశాలల పరిశుభ్రత గ్రామపంచాయతీ బాధ్యతత తీసుకొని ఎలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. పనులు పూర్తయిన వాటి బిల్లులు మంజూరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ జీ.సంధ్యారాణి, డీఈవో అబ్దుల్ హై ఇంజనీరింగ్ అధికారులు ఎంఇవోలు మండల నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ పరిపాలన భవనాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే అరూరి రమేష్



**మామునూర్, ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని మామునూర్ నాలుగవ బెటాలియన్ లోని కృష్ణవేణి విద్యాసంస్థల సహకారం తో నిర్మిస్తున్న ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పరిపాలన భవనాన్ని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తో కలిసి తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు.కార్పొరేట్ స్థాయిలో బెటాలియన్ లో ఇప్పటికే 2 కోట్లతో గ్రౌండ్ నిర్మాణం చేపట్టినట్లు త్వరలోనే 80 లక్షలతో బిటి రోడ్డు పనులను కూడా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బెటాలియన్ అభివృద్ధి అన్ని రకాల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కామాండెంట్ శివ ప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ నరేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, ఖిలా వరంగల్ సొసైటి డైరెక్టర్ సోముల షణ్ముక రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్, డివిజన్ యూత్ అధ్యక్షులు జన్ను భరత్, పోలీస్ ఉన్నతాధికారులు స్థానిక నాయకులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల వారోత్సవాలు

## దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పట్టణ పేదరిక నిర్మూలనసంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి హాజరైన ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగుల వారోత్సవాల సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, స్వయంసహాయక సంఘాలలో దివ్యాంగులకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. మానసిక వికలాంగులకు ఫిజియోథెరపీ దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయుటకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ నిర్వహించాలన్నారు. దివ్యాంగులు, మానసిక వికలాంగులకు సదరం సర్టిఫికెట్, వీల్‌చైర్, పెన్షన్ సౌకర్యం పంపిణీ చేయడంలో ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా సిబ్బంది వెంటవెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. నడవలేని స్థితిలో ఉన్నవారికి ఫిజియోథెరపీ, వైద్యం అందించడంలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించి సేవలాదించాలని ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో దివ్యాంగుల స్వయం సహాయక గ్రూపులు 44ఏర్పాటు చేసినట్లు అందులో ఎనిమిది నడుస్తున్నట్లు తెలిపారు. మిగిలిన గ్రూపులు ఉత్సాహంగా పనిచేయుటకు అవగాహన,ప్రచారం నిర్వహించాలన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారంకోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టే పల్లెప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు తదితర పనుల్లో వారు చేయదగిన పులు కల్పించాలన్నారు. ఈజీఎస్ పనులు చేసిన వారికి చెల్లింపులు వెంటనే చెల్లించాన్నారు. ఈసందర్భంగా వందరోజుల పనుల్లోఎక్కువ పని దినాలు చేసిన దివ్యాంగులను సన్మానించారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి జిల్లా వెల్ఫేర్ అధికారిని జయంతి, ఏపీడీ నూరుద్దీన్, డీపీఎంలు, వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : పీఓ

(మొదటి పేజీ తరువాయి..)

డిఆర్ డిపోలు సబ్ సెంటర్ల భవనాల నిర్మాణం, పిఎంఆర్‌సీ మరమ్మతు పనులు మరియు వరంగల్,హన్మకొండలలోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లు ,ఏక లవ్య మోడల్ రెసిడెన్షియల్ భవన నిర్మాణ పనులు,మరియు బాస్కెట్ బాల్, వాలీబాల్ కోర్టుల క్రీడల పనుల పురోగతిపై మరియు ప్రాథమిక పాఠశాలలు, బీటీ రోడ్ల ఏర్పాట్లు, మోడల్ అంగన్ వాడీ కేంద్రాల పురోగతిపై సమీక్షించారు. చేపట్టిన పనులన్నీ 2023 జనవరి రెండవ వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ముఖ్యంగా ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని టిడబ్ల్యూ విద్యా సంస్థలలోని సివిల్ ప నులన్నీ ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత డీఇ, ఏఇ మరియు టీపి ద్వారా రోజు వారి ప్రతిపాధికన డిజైన్ ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో జరిగే విధంగా క్రమం తప్పకుండా ప్రోగ్రెస్ రిపోర్టును గ్రూప్‌లలో పోస్టు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి. డబ్ల్యూ ఇఇ హేమలత, డీఇలు నవీన్ కుమార్, సపంత్ కుమార్, రామిరెడ్డి,ఏ ఇఇ లు దేవీశ్రీ, ప్రణీత, వసంత్, ఏఇలు అబిద్ ఖాన్, చందర్ రావు, రాము, టీపిలు రవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



